స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 325 :: హైదరాబాద్ గురువారం 14 - 12 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101539

గవర్నరు, మంత్రులపై వృత్తిపన్ను విధింపు

హైదరాబాద్, డిసెం 18

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్ర గవర్నరు, మంత్రుల నుండి వృత్తిపన్ను వసూలు చేయనున్నది. కార్పొరేషన్ పన్ను విధింపు ప్రకారం ఏడాదికి గవర్నరు రు. 250 లు, మంత్రులు రు. 100 చెల్లించాలి. అలాగే చీఫ్ సెక్రటరీ, ఇతర శాఖల సెక్రటరీలు, వివిధ శాఖాధిపతులు, రు. 100 కు మించి ఆదాయంగల ప్రభుత్వోద్యోగులు వృత్తిపన్ను చెల్లించాల్సి రాగలదు.

4 వ సంయుక్త వారం

దినమంతా శ్రమదమాదులతో సతమతమైన మీకు ఆనందాన్ని కల్గించే హాస్యంతోపాటు చక్కటినీతి బోధంతో నిండిన నిండైన ఉత్తమ సాంఘిక చిత్రం.

రఘురాం ఫిల్మ్స్ వారి **తండ్రులు - కొడుకులు**

తా॥ కృష్ణకుమారి, కాంతారావు, గుమ్మడి, చలం, పద్మనాభన్, ప్రభాకర్ రెడ్డి, నూతనతరం "శారద."

దీపక్ మహల్ హైదరాబాద్ ఆటలు: 3-0, 6-15, 9-30.
రాజేశ్వర్ నిజాంబాద్ ఆటలు: 6-15, 9-30.
లక్ష్మి వరంగల్

కటాంగాలో బేషరతు యుద్ధ విరమణకై సమితికి బ్రిటన్ ఒత్తిడి

భద్రతా సంఘానికి భారత వివరణ పత్రం

ఢిల్లీలో నెహ్రూ - గోరెబూత్ సమావేశం

న్యూఢిల్లీ, డిసెం 18

ఇండియాలోని పోర్చుగీసు వలసల్ని గురించి ఐక్యరాజ్య సమితి భద్రతా సంఘానికి నిన్న భారత ప్రభుత్వం ఒక లేఖను అందజేసింది. పోర్చుగల్ ప్రభుత్వం అందజేసి ఉన్న లేఖల కిది జవాబు కాదనీ భద్రతాసంఘ చర్యలకై ఏమీ అభ్యర్థన అందులో లేదనీ తెలుస్తున్నది.

భారత శాశ్వత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా నిన్న ఈ లేఖను భద్రతా సంఘాధ్యక్షునికి అందజేస్తూ సభ్య రాజ్యాలకు ఆ లేఖను పంపవలసిందిగా కోరారు. గోవా విముక్తికై ఇన్నాళ్ళూ భారత ప్రభుత్వం చేస్తూ వచ్చిన ప్రయత్నాల వైఫల్యం, పుదుచ్చేరి మున్నగు ఫ్రెంచి వలసల స్వాధీనము జరిగినప్పుడు గోవా మున్నగు వాటి స్వాధీనానికి పోర్చుగల్ దమన నీతిపట్ల వేరేఅభ్యంతరం ఉండనక్కర లేనిస్థితి, వలస రాజ్యాల నిర్మూలనకై సమితి పిలుపు, ఇటీవలగా పోర్చుగల్ కావించిన దురాక్రమణ చర్యలు, సేనల మోహరింపు, భారత సేనల్ని సరిహద్దులలోకి పంపినా తెలిసి తెచ్చుకోని వాతావరణం అన్నీ ఈ లేఖలో వివరింపబడ్డాయి.

పోర్చుగల్ లేఖ కూడా

భద్రతా సంఘాధ్యక్షునికి పోర్చుగల్ కూడా నిన్న ఒక లేఖ పంపుతూ గోవాపై ఇండియా యుద్ధచర్యతప్పని సరి అయ్యేట్లున్నదని పేర్కొన్నది. ఇండియా యే కయ్యానికి కాలుదువ్వుతున్నట్లుందులో ఉంది ఒకలేఖ డిసెంబరు 8 న కూడా అందజేయబడింది. దాని తర్వాతనే ఇండియా సేనల్ని అధికంగా సరిహద్దులకు పంపిందని యీలేఖలో పోర్చుగల్ వాపోయింది.

నెహ్రూ - గోరెబూత్ చర్చలు

నేడు బ్రిటిష్ హైకమిషనర్ పాల్ గోరెబూత్ ప్రధాని శ్రీ నెహ్రూను కలిసి గోవా సమస్యపై పావుగంట సేపు చర్చించాడు. ఆయన విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయితో కూడా అరగంట మంతనాలు జరిపాడు. పోర్చుగల్, ఇండియాల మధ్య సంప్రదింపులు ఏర్పాటు చేయడానికి బ్రిటన్ ఆయత్తతను గోరెబూత్ నెహ్రూకు తెలిపినట్లు తెలుస్తున్నది. ఇప్పటికైనా ఇండియా సంప్రదింపులకు సిద్ధమేగాని షరతుఒక్కటే, అది పూర్తిగా పోర్చుగల్ వైదొలిగి గోవా, డయ్యూ, డామన్లను భారత ప్రభుత్వ వశం చేయడం- అని భారత పరిశీలకులు తెలుపుతున్నారు.

ఐదుహైస్కూళ్ళలో సైన్స్ లేబరేటరీల నిర్మాణం

నల్గొండ జిల్లా పరిషత్తుచే లక్షన్నర మంజూరి

నల్గొండ, డిసెంబర్ 18

రామన్నపేట, నూతనకల్లు, దేవరకొండ, హుజూర్ నగర్, ఆలేరు హైస్కూళ్ళలో సైన్స్ లేబరేటరీలు నిర్మించడానికి రు. 1.5 లక్షలను నల్లగొండజిల్లాపరిషత్తు మంజూరు చేసింది.

మూడోప్రణాళికలో లఘుపరిశ్రమల అభివృద్ధి నిమిత్తంకూడా రు.50 లక్షలు జిల్లాకు కేటాయించబడినట్లు పరిషదధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి అన్నారు. శ్రీ రెడ్డి మిర్యాలగూడాలో నాగార్జున దంపుడు బియ్యము పారిశ్రామిక సహకార సంఘానికి ప్రారంభోత్సవము జరిపిన సందర్భముగా యీ అంశాలు తెలిపారు.

కలెక్టరు అల్లాయార్ ఖాన్ మాట్లాడుతూ రెండో ప్రణాళికలో జిల్లా అంతటా 100 పారిశ్రామిక సహకార సంఘాలేర్పాటైనట్లు పేర్కొన్నారు.

పోప్‌కు షోంబే విజ్ఞప్తి

ఎలిజబెత్‌విల్, డిసెం 18

కటాంగాలో రక్తపాతాన్ని నిరోధించడానికై అమెరికా, బెల్జియంల్లతో జోక్యం తీసుకొని సలహా ఇవ్వాల్సిందిగా 28 వ పోప్ జాన్‌కు కటాంగా అధ్యక్షుడు షోంబే నేడు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది.

షోంబే ప్రొటెస్టెంట్ క్రైస్తవుడు, అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ కాథలిక్, బెల్జియం కూడా ప్రధానముగా కాథలిక్ దేశం.

పత్రికలలో ప్రభుత్వ ప్రకటనలకు రేట్లు

రాజ్యసభలో సమాచార మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

ప్రతి పత్రికకూ వేర్వేరు ప్రకటన రేట్లున్నాయనీ, సర్క్యులేషను, పత్రిక ప్రతిపత్తి, పాఠకుల వర్గం- ప్రచురణ ప్రమాణాలు, వాణిజ్యప్రకటనల రంగములో దానిస్థానం- మారుతూ వుండే యీ అంశాలనుబట్టి ఆరేట్లు నిర్ణయించబడతాయనీ, కేంద్రసమాచార, రేడియో శాఖా మంత్రి డాక్టర్ బి.వి.కేస్కర్ యీవాళ రాజ్యసభలో శ్రీగురుదేవ్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ తెలియచేశారు.

ప్రకటనల, దృశ్య ప్రచారశాఖ డైరెక్టరు కార్యాలయం యీ అన్ని విషయాలనూ దృష్టిలో పెట్టుకొని, ప్రతీ పత్రికతోనూ ప్రకటనరేట్లను గురించి సంప్రదింపులు జరిపిందనీ, యిప్పుడు స్థిరపరచబడిన రేటు అతి తక్కువ కంటూక్టురేటనీ (ముదరాతో సహా), అన్ని రకాల ప్రకటనలకూ అది వర్తిస్తుందనీ, వాణిజ్య ప్రకటన రేట్లకన్న యిది రాయితీ అనీ కూడా మంత్రి తన సమాధానంలో వివరించారు.

పత్రికలలో పుటల సంఖ్యను బట్టి ప్రకటనరేట్లు నిర్ణయించబడడం లేదు. "కాలం- అంగుళం" ప్రకటన రేటు ఒక్కొక్క పత్రికకు ఒక్కొక్క విధముగా వుంది.

ఇంగ్లీషు, హిందీ వార్తా పత్రికలకు ప్రకటన రేట్లు పైపద్ధతి ప్రకారమే నిర్ణయించారు. ఆపద్ధతిలో మార్పేమీ లేదు.

ప్రకటన రేట్లను నిర్ణయించడంలో పత్రికల సర్క్యులేషను పెరుగుదలను కూడా పరిశీలిస్తారు. కాని సర్క్యులేషను పెరుగుదలలో ప్రతీ పెయ్యి ప్రతులకూ యింతకొస్తున ప్రకటన రేటు పెంచేందుకు మాత్రం అవకాశం లేదు అనికూడా డాక్టర్ కేస్కర్ తన సమాధానంలో తెలియచేశారు.

విశ్వభారతి (సవరణ) బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

విశ్వభారతి (సవరణ)బిల్లును లోకసభ ఆమోదించిన దానిలో మార్పు లేవీ చేయకుండ రాజ్యసభకూడ నేడు ఆమోదించింది.

.....

ఈ నెల 28,24,25 తేదీలలో

జరిగే రాష్ట్ర ఉర్దూ మహాసభలకు ఢిల్లీ నుంచి వెలువడే "మిలాప్" దిన పత్రిక సంపాదకులు శ్రీ రణవీర్ హజరై యీ సందర్భంలో ఉర్దూ పత్రికా రచనపై నిర్వహించబడే గోష్ఠి చర్చలలో పాల్గొంటారు తెలుస్తున్నది.

ఇండియా తాత్కారానికి గోవన్ల ర్యాలీ విచారప్రకటన

మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు ఒప్పుకోవద్దని కోరుతూ తీర్మానం

గోవాను వదులుకోడానికి పోర్చుగల్ యోచిస్తున్నదా?

బొంబాయి, డిసెంబర్ 18

గత 4 న్నర శతాబ్దాలుగా తమ పరిపాలనవల్ల ప్రజలను ఘోర దుస్థితికి పాల్పడ చేసిన పోర్చుగీసువారిని వెడలగొట్టేని మిత్తం సరిహద్దులో మోహరించిన బలాల్ని గోవా, డయ్యూ, డామన్లలోకి నడిపించడంలో ఇంకా భారత ప్రభుత్వము తాత్సారం చేస్తున్నందుకు విచారం వెల్లడిస్తూ యీ సాయంత్రం జరిగిన గోవన్ల ర్యాలీలో తీర్మానం చేయబడింది.

ప్రఖ్యాత గోవా నాయకుడు ఎల్. జె. డిసౌజా ర్యాలీకి అధ్యక్షత వహించాడు. గోవా విముక్తికి సైనిక చర్యయే తగుమార్గమని భారత సేనకు విముక్తి సేనగా గోవన్లు స్వాగతం పలుకుతారని డిసౌజా అన్నాడు.

పోర్చుగీసువారుగాని, మరెవరుగాని ప్రతిపాదించే మధ్యవర్తిత్వ సంప్రదింపులకు అంగీకరించవద్దని పోర్చుగీసు పాలన ఉపసంహరణ తప్ప మరేమీ అంగీకారంకాదని చెప్పాలనీ భారత ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం కూడా చేయబడింది.

గోవా విమోచన సమితి సంయుక్త కార్యదర్శి శ్రీ జె. ఎస్. తిలక్, పి. ఎస్. పి. వాయకుడుపీటర్ ఆల్వారెస్‌లు బెల్గాంనుండి ఒక సంయుక్త ప్రకటన చేస్తూ తక్షణమే భారత సేనలు గోవా మీదికి నడవాలని కోరారు. రాజకీయ కైదీలమీద జాతీయవాదుల మీద కనీ తీర్చుకోడానికి, ప్రధాననిర్మాణాలను ధ్వంసంచేయడానికి పోర్చుగీసువారు ఉపక్రమించకముందే యీపని జరగాలని వారు సూచించారు.

భారత ప్రభుత్వ గోవా విధానము పట్ల హర్షం వెల్లడిస్తూ తక్షణమే గోవా విముక్తికి ప్రధాని నెహ్రూ చర్యలు తీసుకోవాలని తూర్పుఆఫ్రికా గోవన్ లీగ్ అధ్యక్షుడు డా॥ అలెక్స్‌డబోస్టా నైరోబీలో ఒక ప్రకటన చేశాడు. గోవా జాతీయవాదులకు సాయంగా వలంటీర్లను పంపడానికికూడా ఆయన సంసిద్ధతను కేబుల్ ద్వారా తెలిపాడు.

తెల్లవారి కుటుంబాల భారీ తరలింపు

గోవానుండి తెల్లవారి కుటుంబాలన్నీ తరలించ బడుతున్నాయి. నిన్న మూడు విమానాల నిండా జనం వెళ్ళిపోయారనీ మొన్న ఒక నౌకలోను నేడొక నౌకలోను మరికొన్ని కుటుంబాలు వెళ్ళాయనీ మరో 6 విమానాలు నేడుబయలుదేరేందుకు సిద్ధంగాఉన్నాయనీ భారత ప్రభుత్వానికి వార్తతెలిసింది.

డామన్‌లోఉన్న ధనవంతులను జమీందార్లను భద్రతకై పాకిస్తాన్‌కు వెళ్ళవలసిందిగా స్థానిక పోర్చుగీసు అధికారులు సలహా ఇచ్చారని కూడావార్త చేరింది.

బ్రిటన్ ప్రయత్నాలు

గోవా సమస్యపై ఇండియా, పోర్చుగల్ ప్రభుత్వాలతో బ్రిటిష్ ప్రతినిధి సంప్రదిస్తున్నదనీ సమస్య శాంతియుత పరిష్కారానికయి అత్రిపడుతున్నదనీ బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు లండన్‌లో చెప్పాడు. అయితే బ్రిటిష్ ప్రయత్నాలు మధ్యవర్తిత్వమూ కాదనీ సుహృద్భావ వినియోగ కృషి కాదనీ అతడన్నాడు. ఉభయప్రభుత్వాలూ అంగీకరిస్తే సంప్రదింపులకు బ్రిటన్ సహాయోద్యుకుదర్చగలదట.

శుక్రవారం ఐక్యమన్ కేసు తీర్పు ప్రకటన

తెరూపలెం, డిసెం 18

నేటి మధ్యాహ్నం ఐక్‌మన్ కేసు విచారణకు చెందిన 120వ సమావేశం ప్రారంభమైనప్పుడు చీఫ్ ప్రాసిక్యూటర్ గిడియన్ హూస్నర్ ఐక్‌మన్ వంటి ఘోరహంతకునికి మరణశిక్షతప్ప వేరేశిక్ష ఉండరాదని కోరాడు. ఐక్‌మన్ మాట్లాడుతూ కోర్టువారి నుండి న్యాయమైన తీర్పు రాగలదన్న తన ఆశ భిన్నాభిన్నమైందనీ తానేడో వేలాది హత్యలకు కారణమంటే తాను అంగీకరించననీ ఆ హత్యలన్నింటికీ వాయకులు కారణమనీ అన్నాడు తాను చేసిన తప్పిదాలకు తాను సిగ్గిల్లుతున్నాననీ అయితా తానలా అంటే కోర్టు నమ్మే స్థితిలో లేదని కాబట్టి ఇతరులచర్యలకుకూడా తానే శిక్ష అనుభవించాల్సి రాగలదని గుండెరాయి చేసుకుంటున్నాననీ కూడా ఐక్‌మన్ చెప్పాడు.

ఐక్‌మన్ దోషి అని తెరూపలెం కోర్టులోని ముగ్గురు న్యాయమూర్తులూ తేల్చిఉన్నవిషయంపాఠకులెరిగినదే.

తెరూపలెం కోర్టుతీర్పు శుక్రవారం నాడు ప్రకటించడానికి నేడు నిశ్చయింపబడింది.

అస్పృశ్యతను పాటించే ప్రభుత్వోద్యోగులకు హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 18

అస్పృశ్యతను ఏరూపములోనూ పాటించరాదని కేంద్ర ప్రభుత్వము తమ ఉద్యోగులను హెచ్చరించింది. ఏ ప్రభుత్వోద్యోగి అయినా అస్పృశ్యతను పాటించినట్లు నిరూపితమయితే, ఆయనపై వేరారోపణ చేసి, అధికారి కంగారికి పంపిస్తారని దేశీయాంగమంత్రిత్వ శాఖ ఒక సర్క్యులర్‌లో తెలియజేసింది. అందులో యింకా యిలావుంది: "ఈ శాసనాన్ని స్వయంగా ప్రభుత్వోద్యోగులు కట్టుదిట్టంగా అమలు జరపగలరనీ, ఏరూపములోనయినా సరే చేయ అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించేడంలో ఇతరులకు ఆదర్శప్రాయులు కాగలరనీ" ప్రభుత్వం భావిస్తోంది.

ఈ విషయమై హరిజనసంక్షేమ కేంద్ర సలహా మండలి సమావేశంలో ఒక సిఫార్సుచేయబడింది ఆసిఫార్సును ప్రభుత్వం ఆమోదించింది. దాని ఫలితమే యీ ఉత్తర్వు.

సంప్రదింపులకు సుముఖత?

ఒక వంక భారత సేనలు సిద్ధముగా నిలిచిఉన్న పరిస్థితిలో పోర్చుగల్ ప్రభుత్వం గోవా విషయమై ఇండియాతో సంప్రదింపులకు సుముఖతను చూపుతున్నట్లు బెల్గాంకు వార్తలుచేరాయి. గోవా విషయమై మధ్యవర్తిత్వానికి బ్రాజిల్ చర్యలు ప్రారంభించినట్లు గోవా రేడియో నేడు ప్రసారము చేసింది. చేతులు కాలకముందే ఆకులు పట్టుకోడం మంచిదని గుర్తించి పోర్చుగీసు ప్రభుత్వం త్వరలోనే గోవా, డయ్యూ, డామన్‌లన్యాయబద్ధమార్పిడికి అంగీకారం తెలుపగలదేమోనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

రెండే గత్యంతరాలు

గోవాలో కూడా భారీ ఎత్తున జాతీయ విప్లవం సంభవించనున్నందున దాన్ని ఎదుర్కోడమో లేదా గోవా డయ్యూ డామన్‌లనుండి వైదొలగడమో రెండే గత్యంతరాలున్నట్లు భావింపబడుతున్నది కూడా. అందుకని ఆప్రాంతాల మార్పిడికై సంప్రదింపులకు పూనుకోవచ్చుననే వాతావరణము కనిపిస్తున్నది- గోవా విడిచి వెళ్లుతామని పోర్చుగల్ అంగీకరించేట్లయితేనే సంప్రదింపులకు భారత ప్రభుత్వం సుముఖత చూపగలదని ఇక్కడి అధికారవర్గాలంటున్నాయి.

గోవాలో ప్రజోద్యమంతో పాటు పోర్చుగీసు అధికారుల భయాందోళనలుకూడా పెరుగుతున్నాయనీ గత యుద్ధములో ఓటమికి గురౌతున్నప్పుడు జర్మనీ చేసిన పద్ధతినే గోవాలో కూడా అధికారులు పైకి, ఇతర పత్రాలు అన్నీ నాశనం చేయడము ప్రారంభించారనీ తెలియవస్తున్నది.

శ్రీ శివాజీరావు మోహితే అను నాతడు 21 వ తేదీన గోవాలో ప్రవేశించి అక్కడి గవర్నర్‌ను "క్విట్ గోవా" అని ఆదేశించ నున్నారని సూరత్‌నుండి వార్త.

కేరళ కర్షకసంఘ ఉద్యమం

నానాటికి పలుచబడుచున్నదని ముఖ్యమంత్రి ప్రకటన

మద్రాసు, డిసెం 18

కేరళలో కమ్యూనిస్టు లారంభించిన కర్షకసంఘ ఉద్యమం కేవలము దురుద్దేశంతో కూడినదని. యిపుడది పలుచబడిపోవుచున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంతానుపిళ్ళెఅన్నారు.

ప్రణాళికా మంత్రుల సమావేశములో పాల్గొని ఢిల్లీనుండి తిరిగివస్తూ విమానాశ్రయంలో కూడిన విలేఖరులతో మాట్లాడుతు ముఖ్యమంత్రికర్షక సంఘం కోర్కెలను ప్రస్తావించారు. కొట్టియార్ దేవస్వం భూములపై మున్న కౌలుదార్లు కౌల్దారీకాగితాలను కలిగియుండకున్నా రైతుల హక్కులను కాపాడాలనుట ప్రభుత్వానికి సమ్మతంగా లేదన్నారు. ఎవరయినా మద్రాసులో భూమినాక్రమించుకుంటే ప్రభుత్వ మతని రక్షణకు పూనుకుంటుందా? అని ఆయన ప్రశ్నించారు.

కేరళ కౌల్దారీచట్టంలో ఉద్యమం జరిపినంత మాత్రాన మార్పులు జరుగవని, చట్టము నమలుపరచునపుడు మార్పులుచేయాల్సిన అవసరంకనిపిస్తే తప్ప ఉద్యమానికి లొంగిమార్పు చేయుట జరుగదని శ్రీ తానుపిళ్ళె ప్రకటించారు.

తూర్పు, ప॥ పాకిస్తాన్ నిధులు

విభజనకు కమిషన్ యేర్పాటు

కరాచి, డిసెంబర్ 18

తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ల మధ్యనున్న కేంద్ర ప్రభుత్వ నిధులను సమానముగా పంచుటకు నివేదికనుతయారు చేయుటకై ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ 10 మందితోకూడిన కమిషన్ నొక దానిని యేర్పాటు చేశారు.

కేంద్ర ఆర్థిక కార్యదర్శి అధ్యక్షతన యీ కమిషన్ వచ్చేమాసం 15 వరకు నివేదికను సమర్పిస్తుంది.

ప్రస్తుతం యుద్ధవిరమణ సాధ్యం కాదని అమెరికా అభిప్రాయం

డయ్యూతీరంలో త్రివర్ణపతాక ప్రతిష్ఠ

గోవా జాతీయోద్యమ కార్యకర్త అరెస్టు

రాజకోట, డిసెం 18

డయ్యూ సముద్రతీరం సమీపాన గల వంకబారా అను ప్రదేశములో నిన్న సాయంత్రం ఒక గోవా జాతీయోద్యమ కార్యకర్త భారత త్రివర్ణ పతకాన్ని ఎగురవేశాడు వెంటనే పోర్చుగీసు సేనవచ్చి ఆ పతాకాన్ని ఊడలాగి ఆ కార్యకర్తను అదుపులోకి తీసుకుంది.

గోవా ఉత్తరప్రాంత పరిశీలన

సదరన్ కమాండ్ సైన్యాధిపతిచే

బెల్గాం, డిసెంబర్ 18

సదరన్ కమాండ్ జి. ఓ. సి ఇన్ ఛీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జె. ఎన్. చౌధరి నేడిక్కడికి వచ్చారు. ఆయన వెంటనే హెలికాప్టర్‌లో వెళ్ళి గోవా ఉత్తరప్రాంతాన్ని పరిశీలించివచ్చారు

రష్యాతో చర్చలకు నాటోరాజ్యాల సుముఖత

బెర్లిన్ సమస్యపై చర్చల్లో ఫ్రాన్స్ వైముఖ్యం

ప్యారిస్, డిసెం 18

బెర్లిన్‌సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనబడగలదన్న ఆశతో రష్యాతో సంప్రదింపులకు పాశ్చాత్య రాజ్యాలు సిద్ధపడాలని వాటో విదేశాంగ మంత్రుల సమావేశంలో అమెరికా ప్రతినిధి డీన్‌రస్క్ అన్నాడు. సంప్రదింపులు బలహీనతకు చిహ్నంగా భావించబడరాదని కూడా ఆతడన్నాడు.

బెర్లిన్ వ్యవహారంలో రాకపోకల హక్కు, అక్కడ పాశ్చాత్య రాజ్యాల హోదాలు, నగర విశిష్టతలను గురించి సంప్రదింపులంటూఉండేదిలేదనీ యీ విషయంలో పాశ్చాత్య రాజ్యాలన్నీ ఏకాభిప్రాయంతోనే ఉన్నాయనీ డీన్‌రస్క్ అన్నాడు.

15 నాటో రాజ్యాల విదేశాంగ మంత్రుల మూడుదినాల సమావేశములో నేడు మాట్లాడిన 9 మందిలో 8 మంది రష్యాతో సంప్రదింపులకు సుముఖత వెల్లడించారు. ఫ్రాన్స్‌మాత్రం అస్థిమితంగాఉంది.

అఖిలభారత పాల దిగుబడి పోటీ ఫలితాలు

ఒంగోలు జాతి ఆవుకు ప్రథమ బహుమతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

1960-1961లో జరిగినఅఖిలభారత పాల దిగుబడి పోటీఫలితాలను కేంద్ర గోవర్ధన సంఘం ప్రకటించింది. ఆవులలో రకరకవారిగా బహుమతులు ఇచ్చారు. హరియానా జాతి ఆవులలో పంజాబులోని జీవన్ నగర్‌కు చెందిన సర్దారు హరిసింగ్‌కుచెందిన"పుల్లి" అనే ఆవుకుప్రథమబహుమతి లభించింది. ఈ ఆవు42.88 పౌండ్లపాలు ఇచ్చింది. గిర్ జాతి ఆవులలో నానిక్‌కు చెందినపంచవటి పింజ్రాపో అనే ఆయనకాలూకు "కజార్" అనేఆవుకు ప్రథమ బహుమతి లభించింది. ఇది 42.85 పౌండ్ల పాలుఇచ్చింది. కంక్రేజిజాతి ఆవులలో 41.50పౌండ్ల పాలు ఇచ్చిన "సీత" అనే ఆవుకు ప్రథమబహుమతిఇచ్చారు.

ఈమూడు ఆవులకు చెరి రు.2,000 లు రొక్కపుబహుమతులు, యోగ్యతాపత్రాలు ఇస్తారు.

ఒంగోలు జాతి ఆవులలో గుంటూరుకు చెందిన శ్రీ పి. రామన్ గారి ఆవుకు ప్రథమ బహుమతి లభించింది. ఈఆవు 27 పౌండ్ల పాలు ఇచ్చింది.

బాంబుల సప్లయి అభ్యర్థనను ఉపసంహరించుకుంటూ బ్రిటన్‌కు యుథాంట్ లేఖ

'స్వతంత్ర దేశాలకు' షోంబే 'తుది విజ్ఞాపన'

న్యూయార్క్, డిసెంబర్ 18

కటాంగాలో తక్షణ యుద్ధవిరమణకు పూనుకోవాల్సిందిగా బ్రిటన్ సమితి కార్యదర్శి యుథాంటును నేడు అభ్యర్థించడానికి నిర్ణయించింది. ఈరాత్రే అభ్యర్థనపత్రము థాంటుకు అందజేయబడుతున్నది. ఈ అభ్యర్థన కేవలము బ్రిటన్ చేస్తున్నదే తప్ప ఇతర రాజ్యాలేవీ కలియలేదని కూడా తెలుస్తున్నది. ప్యారిస్‌లో జరుగుతున్న విదేశాంగ మంత్రుల సమావేశములోకూడా కాంగో సమస్య చర్చింపబడినప్పటికీ బ్రిటన్ దృక్పథముతో ఇతర రాజ్యాలు ఏకీభవించినట్లు తోచడములేదు.

బ్రిటన్‌తో కొంత ఫ్రాన్స్ కూడా కలిసి అమెరికాను తమ దారికి రమ్మని బలవంతము చేస్తున్నట్లుకూడా సమితి వర్గాలలో అనుకుంటున్నారు. బ్రిటన్ యుద్ధవిరమణను కోరుతున్నదేగాని షోంబే నియమించిన కిరాయి సేనల తొలగింపును యుద్ధవిరమణకు జోడించడంలేదని సమితి వర్గాలు తెలుపుతున్నాయి. ఇలా నిర్నిబద్ధమైన యుద్ధ విరమణకే సమితి ఒప్పుకొంటే కాంగోలో సమితి పరిస్థితి చాలా అధ్వాన్నమైపోతుందని భావించబడుతున్నది.

పోనీ షోంబే లియోపాల్డువిల్‌కు పోయి అదాలాతో చర్చలకు పూనుకొనేట్లయితే యుద్ధవిరమణకు సమితి పూనుకోవచ్చునని అనిపిస్తున్నదిగాని షోంబే ధోరణి ఎలా ఉన్నదోమాత్రం తెలియరావడం లేదు.

సమితి ఉన్నతకార్యదర్శి యుథాంట్‌మాత్రం బ్రిటన్ అభ్యర్థనను మన్నించేఉద్దేశంలో లేదనికూడా తెలుస్తున్నది. బ్రిటన్ సమితికిబాంబుల్ని సప్లయిచేయడంపై బ్రిటన్‌లో అందోళన ఉన్నట్లు బ్రిటన్ లేఖలో యుథాంట్‌కు తెలుపబడిందట. అయితే తాను బాంబుల సప్లయి అభ్యర్థనను ఉపసంహరించుకుంటానని యుథాంట్ అన్నాడు ఆయన అభ్యర్థన ఉపసంహరించుకున్నట్లు యీరాత్రి లండన్‌లో ప్రకటించబడింది కూడా.

కటాంగా యుద్ధ పరిస్థితి

నేడు మరోసారి షోంబేభవనంమీద సమితి విమానాలు బాంబులు వేశాయని బ్రస్సెల్స్‌లోని కటాంగా ప్రతినిధి ప్రకటించాడు. నిన్నకూడా ఇటువంటి వార్తరాగా దాన్ని సమితి అధికారి ఖండించేశాడు. గత రాత్రి ఎలిజబెత్‌విల్ విమానాశ్రయంలోకి చొచ్చుకురాదలిచిన కటాంగా సేనల్ని సమితి దళాలు పారద్రోలాయి. శతఘ్నులుప్రేల్చి కొన్ని టాంకుల్ని బరిక్ పటాలాలు ధ్వంసం చేశాయట.

స్విడిష్ జెట్ విమానాలు రెండులిడో హోటల్ మీద అతిదిగువగాఎగిరి రాకెట్లద్వారా కటాంగా సేనలమీద దాడి చేశాయి. మరో జాన్ బెర్రా విమానం రెండు బీర్ లారీలమీద దాడి జరిపింది. షోంబే ఇంటివెనుకగల ఒక చర్చిప్రాంతంనుండి కటాంగా దళాలు శతఘ్నుల్ని ప్రేల్చుతుంటే ఆ స్థావరము మీదకూడా తిరిగి శతఘ్ని కాల్పులు జరుపబడ్డాయి.

కటాంగాలో డిసెంబరు 4న యుద్ధం తీవ్రంగా ప్రారంభమైన తర్వాత సమితి 2 వేల మంది సైనికుల్ని ఎలిజబెత్‌విల్‌కు చేర్చింది. కాగా ఎలిజబెత్‌విల్‌లో సమితి బలగం ఇప్పుడు 4500 మంది సైనికులు అన్నమాట. ఇక్కడ కాక కటాంగాలో ఇతరచోట్ల మరో 5 వేల మంది సమితి సైనికులున్నారు. మొత్తం కటాంగాలో సేనలో 11 వేల మంది ఉన్నట్లు అంచనా. మరో 700 సేనను సమితి ఎలిజబెత్‌విల్‌కు చేర్చుతున్నట్లు తెలిసింది.

కటాంగా సేనలనిరాయుధంచేయకపోతే క్రితంసారి యుద్ధ విరమణవల్ల ఏమిఫలితం ఏర్పడిందో యీసారికూడా అదే ఫలితం ఉంటుందని సమితి దృఢముగా భావిస్తున్నది. కాంట్రి బ్రిటన్ యుద్ధవిరమణకై ఒత్తిడి తెస్తున్నప్పటికీ కాలవిలంబం లేకుండా సమితి కటాంగాను అణచడానికే కృతనిశ్చయాన్ని ప్రకటిస్తున్నట్లు తెలుస్తున్నది.

(వివరాలకు చూడుడు)

పార్లమెంటు, సభ్యుల హక్కుల క్రోడీకరణ

ప్రభుత్వ మింతవరకు పరిశీలించ లేదని ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 18

పార్లమెంటు, దానిసభ్యుల హక్కులను నిర్వచించుటకు ప్రభుత్వం పరిశీలన జరుపలేదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో చెప్పారు.

పార్లమెంటు, మరియు సభ్యుల హక్కులను క్రోడీకరించుట తగదని పలువురు పెద్దలు, న్యాయవేత్తలు అభిప్రాయం కలిగియున్నారు అయినా యీ సందర్భమున ఆ విషయాన్ని చేపట్టుట సమంజసం కాదు. ఎన్నికల తర్వాత నూతన ప్రభుత్వం ఆ విషయమై ఆలోచిస్తుందని అంతకు ముందు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఒక సభ్యునకు సమాధానమిచ్చారు.

దీనికి రు. 1,000ల రొక్కపు బహుమానం, యోగ్యతాపత్రము ఇస్తారు.

గేదెలలో ముర్రాజాతికి చెందిన గేదెకు ప్రథమబహుమతి వచ్చింది. రోటక్‌లోని కృష్ణా పాడి కేంద్రానికి చెందిన శ్రీమాలిక్ కృష్ణలాల్ కేసర్ దానుకు చెందిన యీగేదె 52 పౌండ్ల పాలు ఇచ్చింది. దీనికి 2వేల రూపాయలు రొక్కపు బహుమతి, యోగ్యతాపత్రము లభిస్తుంది.

పోటీలో రెండవస్థానము లభించిన ఆవులకు గేదెలకు రు.500ల రొక్కపు బహుమతులున్నూ యోగ్యతాపత్రాలున్నూ ఇస్తారు.

నిజామాబాద్, డిసెం 18

దిక్కులేకుండా ఉన్న బాలికలకు, లేదా భర్తలు భరించలేని పేదరికంలో ఉన్న వారిబాలికలకువివాహాలు చేయించడానికి పూనుకొంటూనిజామాబాద్‌లోని కొందరు సాంఘిక కార్యకర్తలు అబ్దుల్ జబ్బార్ నాయకత్వానకృషి చేస్తున్నారు ఈ ఉద్యమము క్రింద అన్నికులాల, మతాల బాలికలకు వివాహాలు జరుపబడుతాయి.

నిజామాబాద్ ప్రజలు యీ ఉద్యమానికి ఇతోధిక ప్రోత్సాహమిస్తూ నగదు, ఆభరణాలు, వస్త్రాలు, పాత్రలు విరాళాలుగా ఇస్తున్నారు. ఇప్పటికి యిలా నిజామాబాదులో 5, నవీపేటలో 1 వివాహాలు జరుపబడ్డాయి.

హయ్యర్ సెకండరీ సర్టిఫికెట్లు

హైదరాబాదు, డిసెం 13

సెకండరీ విద్యా బోర్డు కార్యదర్శి కార్యాలయం జారీచేసిన ఒక ప్రకటనలో ఇలా వుంది:—

"1961 మార్చి, ఏప్రిల్‌లలోజరిగిన హెచ్. ఎస్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల తాలూకు ఒరిజినల్ హయ్యర్ సెకండరీ సర్టిఫికెట్లను ఆయా విద్యా సంస్థల అధిపతులకూ, జిల్లా శాఖాధికార్లకూ, జాలికా పాఠశాలల ఇనస్పెక్ట్రెస్‌కూ, విద్యాశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్లకు పంపడం జరిగింది.

కాబట్టి అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను యీ పరీక్షకు తమ దరఖాస్తులను బోర్డుకు పంపిన అధికార్ల నుంచి పొందవలసిందిగా కోరడమవుతున్నది. ఒరిజినల్ సర్టిఫికెట్లు జారీ అయినవి కాబట్టి యీ పరీక్ష యొక్క ప్రొవిజినల్ సర్టిఫికెట్ల కొరకు దరఖాస్తులను కానీ ఫీజును కానీ యీ కార్యాలయంలో స్వీకరించటం లేదు.

తమ అభ్యర్థుల తాలూకు సర్టిఫికెట్లు ఇంకా చేరనట్లయితే ఆ విషయాన్ని యీ కార్యాలయానికి తక్షణమే తెలియజేయవలసిందిగా పైఅధికార్లను కోరడమవుతున్నది."

...—

కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు పరిస్థితులు

జాయింట్ రిజిష్ట్రార్ చేదర్యాప్తు

బందరు, డిసెంబర్ 13

బందరు కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు గురించి వచ్చిన పిటిషన్‌లను గురించి ప్రభుత్వం కోఆపరేటివ్ జాయింటు రిజిష్ట్రారు శ్రీ జోసెఫ్ రెడ్డిని విచారించుటకు నియమించింది. 7 వ తేదీనుంచి 11 వరకు శ్రీ జోసెఫ్ రెడ్డి విచారణ సలిపిరి.

రీజినల్ కోఆపరేటివ్ ఆడిట్ ఆఫీసరు, జిల్లా కోఆపరేటివ్ ఆడిట్ ఆఫీసరు, ఇంకా సహకార సిబ్బంది ఈ దర్యాప్తులో పాల్గొన్నారట.

సొసైటీల రిజిస్ట్రేషన్, ఎఫిలియేషన్, లోన్సు మంజూరు చేయుట, పంపిణీ చేయుటలో అన్యాయము, బ్యాంకు బైలాలు, రూల్సుకు స్వేచ్ఛావ్యతిరేకముగా వ్యవహరిస్తున్నది మొదలగు ఆరోపణలు సదరు పిటిషన్‌లలో సుదీర్ఘంగా పేర్కొనబడినవట.

బందరు పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట, కృష్ణారావు, అవనిగడ్డ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వక్కపట్ల బాబూరావు, దివిసీమ మార్కెటింగు సొసైటీ అధ్యక్షులు, దివి తాలూకా కాంగ్రెసు సంఘం అధ్యక్షులు శ్రీ సిద్ధినేని వెంకట సుబ్బారావు మున్నగువారు సుమారు 50 మంది శ్రీ జోసెఫ్ రెడ్డిని కలుసుకొని సెంట్రల్ బ్యాంకు పరిస్థితులను గురించి చెప్పారు.

గోవాపై లెబనాన్ మధ్యవర్తిత్వం

నెరపడానికి ఆయత్తత

లిస్బన్, డిసెంబర్ 13

ఆఫ్రికా పశ్చిమ కోస్తాలోని పోర్చుగీస్ గినియా రాజధాని బిస్సాల్‌లోని లెబనాన్ దౌత్య ప్రతినిధికి లెబనాన్ విదేశాంగ మంత్రాంగం ఇండియా-పోర్చుగల్‌ల మధ్య గోవా విషయమై తలెత్తిన వివాదంలో తన సుహృద్భావాన్ని వినియోగించుటకు సిద్ధమేనని తెలుపవలసినదిగా ఆదేశించింది.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సువర్ణసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించటానికి ఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

రు. 6 కే

రిస్టువాచీ!

15 జ్యూయల్సు రిస్టు వాచీలు 5 సం॥ పూచీ గలవి— చెయిన్ పద్ధతిన రు. 6/-లకే వస్తుంది. పోస్టేజి అదనం. ఇంగ్లీషులో పెద్ద అక్షరాల్లో మీ అడ్రసు వ్రాయండి:

SWISS WATCH Suppliers,
(G. P.) Faridabad, (Punjab.)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

14 డిసెంబర్ 1961

గురు వారము

వేతనాలు - ధరలు

—(o)—

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిని సాధించడానికి మన దేశంలో జరుగుతున్న కృషిలో కాన్పిస్తున్న ఆశ్చర్యకర పరిణామాలలో ఒకటి వేతనాలకు—ధరలకు పొంతన లేకుండాపోవడం. ఈ రెండూ ఒకదానితో ఒకటి పందెం వేసుకొని పరుగులు తీస్తుండటంతో సామాన్య ప్రజలు, ఉద్యోగుల ఆర్థిక దుస్థితి రోజురోజుకూ పెరుగుతున్నది. వేతనాల హెచ్చింపునకై జరిగే ఆందోళనలు, ఆ హెచ్చింపునకు ముందుగానే అంతకు ఇమ్మడిగా పెరిగి కూర్చునే ధరలను చూస్తూ ఉంటే యీ విషవలయానికి అంతం లేదా? అని అనిపిస్తుంది.

అప్పుడప్పుడు పార్లమెంటులోను రాష్ట్ర శాసనసభల్లోను పెరుగుతున్న ధరల అదుపులో పెట్టవలెనని ప్రశ్నలు వేస్తూ ఉండటం ప్రభుత్వం పరిస్థితుల కనిపెడ్తూఉన్నదని, క్రుతి మించగానే తగు చర్యల తీసుకోగలదని సమాధానాలు లభిస్తూ ఉండటం జరుగుతుందికాని ఆచరణలో కాన్పించేది శూన్యం. అభివృద్ధి సాధనకై కృషి జరుగుతున్నందున యీమాత్రము ద్రవ్యోల్బణ, ధరల పెరుగుదల సహజమేనని సమర్థించే ప్రకటనలు కాన్పిస్తూఉన్నా పెరుగుదల సమస్య వచ్చేవరకు వెనకడుగు వేయడమే జరుగుతూ వుంటుంది.

ధరల పెరుగుదలను అదుపులో పెట్టడానికి ప్లానింగ్ కమిషన్ కేంద్రప్రభుత్వము ముందుకు వచ్చి కొంతకాలము క్రితం రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కూడుకున్న కమిటీని వేసినా అది పైపైకి పరుగులు తీసే ధరల కాళ్ళకు బంధాలను వేయలేకపోతున్నది. ప్రభుత్వ ఉద్యోగులుగాని, ప్రయివేటు సంస్థల ఉద్యోగులుకాని వేతనాల హెచ్చింపును కోరుతున్నారంటే కనీస జీవితావసరాలు చాలకనేకాని అన్యథా కాదు.

ఈమధ్య రాష్ట్ర ఎన్.జి.ఓ.ల సంఘం, ఇతర ప్రభుత్వోద్యోగుల సంఘాల సంయుక్త ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రిని కలసి తమ డిమాండ్లను, ప్రభుత్వం ప్రకటించిన క్రొత్త జీతాల స్కేళ్ళను గూర్చి చర్చించి వారి అభిప్రాయాల తెలిపింది. ముఖ్యమంత్రి వారు తెలిపిన అంశాల పరిశీలించుటకు వాగ్దానము చేశారుగూడా. మరోవైపు రాష్ట్ర ఆర్థిక మంత్రి ఎన్.జి.ఓ.ల వేతనాల సవరించడం ప్రస్తుతం సాధ్యం కాదని, క్రొత్త స్కేళ్ళలో వేతనాల ఇమడ్చడంలో ఎవరికైనా తీవ్రమైన ఆక్షేపణలుంటే వారి కేసుల పరిశీలింపగలమని ఇంతటితో యీ అధ్యాయం ముగిసినట్లు స్పష్టం చేశారు.

ప్రభుత్వోద్యోగులు కరువు భత్యాన్ని పూర్తిగా వేతనంలో కలిపివేసి అదనముగా కొంత అలవెన్సును ఏర్పాటు చేయాలని కోరగా అవిధంగా జరుగలేదు. వేతనపు స్కేళ్ళను పెంచుతున్నటులు చేసిన ప్రకటన గూడా రిటైరయ్యే కాలంలో లభించే ప్రయోజనాన్నే సూచిస్తున్నది. కాని సద్యఃఫలితాన్ని ప్రసాదించడం లేదు. ఇదంతా కేవలం కళ్ళ తుడుపు వ్యవహారమేనని, యీ క్రొత్త స్కేళ్ళవల్ల కల్గిన ప్రయోజనము ఏ కొందరికో మాత్రమేనని స్పష్టమయిపోయింది.

ధరలలో నిలకడ సాధింపబడనిది వేతనాల ఎంత పెంచినా ఒక విధమైన తాత్కాలికోపశమనం కలుగగలదేకాని, అది వ్యాధికి సరైన చికిత్స కానేరదు. రాష్ట్రపు ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వేతనాల హెచ్చింపు అసాధ్యమేనన్న అంశాన్ని అంగీకరించినా, ప్రభుత్వం పెరుగుతున్న ధరల మేరకుఇతర విధాల సౌకర్యాలను కల్గింపవచ్చును కదా? ప్రభుత్వం కేవలము ఉత్పత్తిదారులు, పారిశ్రామిక వేత్తల ప్రయోజనాల కాపాడటమే చాలదు. క్రింది తరగతి ఉద్యోగులు, సామాన్య ప్రజానీము ఆర్థికంగా మరింత చితికిపోకుండా చూడవలసిఉన్నది.

ధరల పెరుగుదలవల్ల వాస్తవంగా ఉత్పత్తిదారులు లాభపడటం లేదు. మధ్య దళారులే లాభాల గడిస్తున్నారు. ఆదాయానికి పెరుగుతున్న ధరలవల్ల జీవితావసరాలకు పొందిక కుదరక పోవడంవల్లనే ఎన్. జి. ఓ. లు వేతనాల హెచ్చింపు కోరుతున్నారు. ప్రభుత్వం వీరి డిమాండ్ల సానుభూతితో పరిశీలించి అసంతృప్తిని దూరము చేయడం అవసరం. పరిపాలనా నిర్వహణలో సమర్థత హెచ్చింపు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు క్రింది తరగతి ఉద్యోగుల సహకారాన్ని యీ విధంగా అధికంగా రాబట్టడానికి వీలవుతుందని ప్రత్యేకంగా పేర్కొనవలసిన అవసరం లేదు.

గోవా విముక్తం చేయబడవలసిందే

ఈ ప్రతిష్ఠతతో కాంగ్రెస్ వచ్చేఎన్నికలలో గెలచినాసరేఅని అజయఘోష్

పాట్నా, డిసెంబర్ 13

గోవావిషయమై తమపార్టీప్రధాని నెహ్రూను బలపరుస్తున్నదని పోర్చుగీస్, వైదొలగడం మినహా ఈ సమస్యకు మరో పరిష్కారంలేదని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అజయఘోష్ ఇక్కడ పేర్కొన్నారు.

బిహార్ కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ఉద్యమానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీఘోష్ గోవాపై సైనిక చర్యకు దిగవద్దని ఉత్తరపరిహద్దులరక్షణగోవా కన్నా ప్రధానమైనదని స్వతంత్ర నాయకుడు చేసిన సూచనను ప్రస్తావించారు. కాంగ్రెస్ ఎన్నికల ఉద్యమంతో గోవా సమస్యకు సంబంధం లేదని ఇది ఎన్నికలలో ప్రచారానికై ఉపయోగించుకో బడరాదని వీరు సూచించారు. ఇట్టిఆరోపణను త్రోసి వేయాలన్నారు.

గోవా విముక్తం చేయబడకుండా ఉండాలనే దానికన్నా గోవా సమస్యను పరిష్కరించి అవిధంగా కాంగ్రెస్ వచ్చేఎన్నికలలో గెలువడాన్ని నేను ఆహ్వానించగలనన్నారు అజయఘోష్.

అలెగ్జాండర్ పరంబితరమ

కేరళ శాసనసభ స్పీకర్‌గా ఎన్నిక

త్రివేంద్రం, డిసెంబర్ 13

కేరళ కాంగ్రెస్, సోషలిస్టు,ముస్లిం లీగ్ మిశ్రమ ప్రభుత్వంనుండి ముస్లిం లీగ్ విడిపోవుటచే లీగ్ అభ్యర్థి మహమ్మద్‌కోయా శాసనసభాధ్యక్షపదవికి రాజీనామా యిచ్చినందువల్ల యేర్పడిన ఖాళీకి శాసనసభ ఉపాధ్యక్షులు శ్రీ అలెగ్జాండర్ పరంబితరమ నేడు యేకగ్రీవంగా యెన్నుకోబడ్డారు.

కమ్యూనిస్టు సభ్యులు శాసనసభా సమావేశంలో పాల్గొనలేదు. ఎన్నికకు ముందు ప్రశ్నోత్తరాల సమయంలో కమ్యూనిస్టు అభ్యర్థులు వేయాల్సిన ప్రశ్నలు వారు లేని సమయాన ఇతరులు వేయగూడదని హోంమంత్రి పి. టి. భాస్కరఅభ్యంతరం తెలుపగా అధ్యక్షస్థానంలోనున్న ఉపాధ్యక్షులు శ్రీమతి నఫీసత్ అలీ ప్రశ్నలను వేయనీయలేదు.

కర్షక సంఘఉద్యమం, దాని పట్ల ప్రభుత్వవైఖరినిగూర్చి సభ చర్చించాలని ఒక స్వతంత్ర ప్రతినిధి చేసిన సూచనకు సభానాయకుడు శ్రీఆర్. శంకర్ అంగీకారం తెలిపారు.

.....

డెప్యుటేషనుపై వెళ్లిన ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 13

1961 నవంబరు 30 వ తేదీతో అంతమయ్యే సంవత్సరంలో కేంద్రం నుంచి 88 గురు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు రాష్ట్రాలకు తిరిగి వెళ్ళారనీ, అదే విధంగా రాష్ట్రాలనుంచి 58 గురు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు కేంద్ర ప్రభుత్వంలోకి వచ్చారనీ రాజ్యసభలో దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో మంత్రి శ్రీ బి.ఎన్.దాతార్, శ్రీ ఎమ్.సి. భార్గవా ప్రశ్నకు లిఖితంగా సమాధానముఇస్తూ తెలియచేశారు.

పింగాణీకళలో ప్రపంచ ఖ్యాతి గాంచిన అమెరికన్ మహిళ

హైదరాబాదు ఆగమనం

హైదరాబాదు, డిసెం 13

పింగాణీ కళలో ప్రపంచ ఖ్యాతి గాంచి మిస్ బియట్రిస్ వుడ్ (ఓక్లాండ్, కాలిఫోర్నియా) ఈ నెల 12 నుంచి 18 వరకు హైదరాబాదులో తన వస్తువుల ప్రదర్శన నిర్వహించ సంకల్పించింది.

అమెరికన్ మహిళ కుమారి బెట్రిస్ఉడ్ రూపొందించిన పింగాణీ పాత్రల వస్తు ప్రదర్శనాన్ని రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నిన్న సాయంత్రము ఇక్కడ తిలక్ మెమోరియల్ హాలులో ప్రారంభించారు. కుమారి ఉడ్ ప్రతిభను పేర్కొని ఆమెను లఘు పరిశ్రమల మంత్రి అభినందించారు. కుమారి బెట్రిస్‌వుడ్ ప్రారంభోత్సవ సభలో ప్రసంగించారు. రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టరు డా॥ ఆర్. వి. రావు అమెరికన్ అతిథిని పరిచయము చేశారు. లఘు పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మణ్ ప్రదర్శనంలో వుంచినవస్తువులను తిలకించి వాటి పనితనాన్ని ప్రశంసించారు.

ఆమె 1920 దశిమిలా ఫ్రెంచి వాటాలాలో వేషాలు వేస్తూ, ఒకానొక సందర్భములో తళతళలాడే ఒక టీపాట్ తయారు చేయాలని పింగాణీపనిలోకి దిగింది. అది మొదలు కొని ఈ వస్తువుల తయారీలో చాలా కుతూహలము చూపిస్తూ, పన్నెండు సంవత్సరాలపాటు, లాస్ ఏంజలెస్‌కు ఉత్తరాన కళాకారులు చాలా మంది ఉన్న ఓక్లాండ్ అనే ఎడారి ప్రాంతములో కాలము గడిపింది.

అక్కడ కొన్ని అత్యద్భుతమైన పింగాణీ సరుకులు తయారుచేసింది. అటువంటివి అమెరికాలో ఎక్కడా లేవు.

మిస్‌వుడ్ వస్తువులలోఉండే విశేషమేమిటంటే, ఆమె వస్తువులకు స్వేచ్ఛగా రూపాన్ని ఇచ్చి, విలక్షణముగా అలంకరణలు చేస్తుంది. మట్టి శిల్పములోనియావారే, పింగాణీ కళలోనయినవారే అదే చేస్తుంది.

ఆమె తన పద్ధతులను గురించి చర్చిస్తూ ఇలా చెప్పింది;

"నేను ఈ వస్తువులను తయారు చేయడానికి మట్టిని, రసాయనాలను, రంగులను వాకుతోచిన పాళ్ల లో కలుపుతుంటాను". ఈ విధముగా ఆమె కనిపెట్టి అనుసరిస్తున్న సూత్రాలు 40 వరకు ఉన్నాయి. అందువల్ల, ఆయా వస్తువుల రంగులు, తళతళలు మొదలయినవి కొన్ని వేల రకాలు ఉంటాయి. "నేను ఎన్నడూ మూసలు వాడను. గిన్నెలు, పూలకుండీలు, పాత్రలు మొదలయిన వాటిని నేను స్వయముగా పారెమీద తయారుచేసుకుంటాను"

ఆమె తయారుచేసిన కళాఖండాలు న్యూయార్కులోని మెట్రోపాలిటన్ మ్యూజియంలోను, ఇటలీలోని డెల్ సిరామిక్ అనే అంతర్జాతీయ ప్రదర్శనాలయంలోను, న్యూ కెర్సీలోని నెవర్క్ మ్యూజియంలోను, కాలిఫోర్నియాలోని శాన్ డిగో మ్యూజియంలోను ఉన్నాయి. ప్రపంచము అంతటా ఇంకా అనేక ప్రయివేటు వ్యక్తుల ఇళ్ళలోను కూడా ఉన్నాయి.

ఆమె ఇండియాలో తన వస్తువులను ప్రదర్శిస్తూ మూడునెలలు పంచారము చేయవలసిందని అఖిల భారత హస్తకళల బోర్డువారు ఆహ్వానించారు. ఇంతవరకు ఆమె వీటిని ఢిల్లీ, పాట్నా, లక్నో, కలకత్తా నగరాలలో ప్రదర్శించింది.

.....

చైనాకు సమితి సభ్యత్వం

కాంబోడియా, సిలోన్, ఇండోనేషియాల అభ్యర్థన

న్యూయార్కు, డిసెం 13

కమ్యూనిస్టు చైనాకు సమితిలో ప్రాతినిధ్యం కల్పించాలని కాంబోడియా, సిలోన్, ఇండోనేషియా నిన్న సమితిని అభ్యర్థించినవి. ఈ దేశాల అభ్యర్థన రష్యా తీర్మానానికి సవరణ రూపంలో వుంది. చాంగ్-కై-షేక్ ప్రతినిధులను వెడలద్రోలి పీపుల్స్ చైనా ప్రతినిధులను సమితికి ఆహ్వానించాలని రష్యా తీర్మానాన్ని ప్రతిపాదించింది.

పోర్చుగీసులు కాల్పులు జరిపిన గ్రామం

పోలీసు అధికారులచే పరిశీలన

కార్వార్, డిసెం 13

బెల్గాం ఉత్తర రేంజి పోలీసు డిప్యూటీ ఇనస్పెక్టర్ పోలీసుశాఖ యితర అధికారులతో కూడి నేడు సోమవారము ఉదయం పోర్చుగీసులు కాల్పులు జరిపిన మెయిన్‌గిని గ్రామాన్ని మొన్న దర్శించారు. ఈ గ్రామం భారత- గోవా సరిహద్దు సమీపాన భారత భూభాగములో నున్నది.

చెట్లపైనను, గుడిసెలపైనను ఉన్న బుల్లెట్ల గుర్తులనుబట్టి పోర్చుగీసులు ఆటోమాటిక్ మెషీన్ గన్నులను ప్రయోగించారని పోలీసు అధికారులు నిర్ణయించారు.

ఆరుఇండ్లు మాత్రమే వున్న యీ గ్రామానికి చెట్లు అడ్డముగా యున్నందున తీవ్రమైన నష్టం కలుగలేదట. పోర్చుగీసులు గ్రామంలోని ప్రత్యేక పోలీసు పోస్టుపై కాల్పులు జరుపగా భారత పోలీసు సెంట్రీలు అందుకు ప్రతికాల్పులు జరిపారు. పోర్చుగీసులు అరమైలుమేరకు భారత భూభాగములోకి చొచ్చుకొనివచ్చి మెషీన్‌గన్నులను ప్రయోగించి నందున 5 గుడిసెలకు నష్టముకలిగింది. ప్రాణనష్టమేమీ జరుగలేదు. ప్రజలు భయపడాల్సిన అవసరంలేదని, తాము తగుచర్యలు తీసుకుంటున్నామని డి. ఐ జి పోమీ యిచ్చారట.

మెయిన్‌గిని సమీప ప్రాంతంలో పేర్లిబుడు సంభవించిందని ఆనధికార రీత్యా తెలిసింది.

...—

గాజా ప్రాంతంలోని సమితి అత్యవసర దళం

నిరాశచెందిన వ్యక్తి ఒక్కరే

న్యూఢిల్లీ, డిసెంబర్ 13

గాజా ప్రాంతంలోని ఐక్యరాజ్య సమితి అత్యవసర దళానికి చెందిన వారిలో, ఈసంవత్సరపు భారతీయ సైనిక జట్టువల్ల నిరాశచెందిన వ్యక్తి ఒక్కడే వున్నాడు. అతను సమితి దళంలోని మంగలి. భారతీయ సైనికులను కొనితెస్తున్న రెండు రైళ్ళు స్టేషనులోకివచ్చేసరికిఆతనివదనంపై విషాద లేఖలు అలుముకున్నాయి. ఆతనిపేరు శ్రీదీల్ ఇల్ బాలా. ఆ సైనికులకు స్వాగత చిహ్నంగా 4 వ రాజపుట్ దళం తాలూకు బ్యాండు దళం అలాపించిన సంగీతంకూడా ఆయనకుసంతోషాన్ని కలిగించలేదు. ఈసంవత్సరపు అక్కడి భారతీయ సైనికులలో అధిక సంఖ్యాకులు శిక్కులు. వారు గెడ్డాలు శిగలు పెంచుకొంటారు అందువల్ల తనకు పని తగ్గిపోయినందున బర్బర్‌షాప్ చేస్తారో లేక జీతము తగ్గిస్తారో అని ఆతనికి భయం ఏర్పడింది.

రెండవ శిక్కు దళంలోని 35 ఏళ్ళ యువకుడు కార్పొరల్ ఇల్లోరామ్ తన దళాన్ని చూచి ఎంతో గర్వపడతాడు. అదళమే తన కుటుంబంగా భావించుకుంటాడు ఆయన తనవిల్లులో ఆదళమే తన సమీప రక్తసంబంధువుఅని వ్రాశాడు. ఆయన తండ్రి ఆదళంలో 21 ఏళ్ళు పనిచేశారు. కార్పొరల్ ఇల్లో కూడా 20 ఏళ్ళుగా పనిచేస్తున్నాడు. రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నాడు. ఖైదీగాపట్టుకోబడ్డాడు. అదృష్టవశాత్తు తిరిగిఆయనతనదళాన్ని చేరుకోగలిగాడు. 1951 లో ఆదళం వారు ఆయనకు వివాహం చేశారు. ఇప్పుడు యిద్దరు కూతుళ్ళు. అయినా తన విల్లును మార్చడానికి ఆయనఅంగీకరించలేదు. ఆయనకు ఒక్కచేతోర్కె తన కోపుత్రుడు కలిగి, ఆపుత్రుడు కూడా వారసత్వం చెడకుండా ఆదళములో చేరాలని.

సైనికులు, మాజీ సైనికులకుటుంబాల సంక్షేమంకోసం కృషిచేసే సంస్థలలో భారత సైనికులు, నావికులు, వైమానికుల బోర్డుఒకటి.తొలిప్రపంచ యుద్ధం తర్వాత ఆసంస్థ 1919 లో నెలకొల్పబడింది. దానికి జిల్లా శాఖలు ఉన్నాయి.

ఈ సంవత్సరంలో 8,000 మంది మాజీ సైనికులు రక్షణమంత్రిత్వశాఖకు చెందిన పునరావాస కల్పన డైరెక్టరు కార్యాలయంద్వారానేమి, ఉద్యోగసాధక కార్యాలయాలద్వారా నేమి ఉద్యోగాలు సంపాదించారు. మరో 100మందికి భూములుఇచ్చారు. మరో 80 మంది వృత్తిశిక్షణ పొందుతున్నారు.

14,000 మంది పెన్షను కేసులు పరిష్కారం చేశారు.

కర్నాల్ సైనిక పాఠశాల నెలకొల్పిన నాలుగు నెలలలోనే భవన నిర్మాణ కలాపాలు శరవేగంతో కొనసాగిందుకు అందరూ సంతోషిస్తున్నారు. కర్నాల్‌కు 4మైళ్ళ దూరంలోని పాత రాజప్రాసాదం ఆధునిక భవనముగారూపొందించబడింది. ఇందులో శిక్షణ పొందడానికి అభ్యర్థుల నుంచి 1250 దరఖాస్తులు రాగా 177 మందిని ఎంచుకున్నారు. వారిలో తొలి సారిగా గ్రామాలనుంచి పట్టణాలకు అడుగుపెట్టినవారూ, ప్రాంతీయ భాషలో ప్రవేశపరీక్ష వ్రాసినవారూ వున్నారు. కుల,మత విచక్షణలేకుండా వారందరూ ఏకకుటుంబ సభ్యుల వలె వున్నారు. నాలుగు నెలల

ఇసకతో ఇళ్ళు

మాస్కో, డిసెంబర్ 13

ఉజ్బెక్-యురల్స్ గ్యాస్ పైప్ లైనునిర్మాతలు,కారాకుమ్ ఎడారి ఇసకతోచేసిన గృహ భాగాల (బ్లాకుల)తో నిర్మించబడిన ఇళ్లలో నివసిస్తున్నారు. ఈ గృహ భాగాలు. ఇసక మరికొన్ని పదార్థాలు కలిపి, ఒక ప్రత్యేక రసాయనిక ద్రవంతో మిశ్రితంచేసి తయారు చేయబడతాయి. ఈ విడిభాగాలు చాల తేలికగానూ, గట్టిగానూ ఉంటాయి. వాటిని పెద్దయంత్రాల సాయంలేకుండానే ఇళ్ళుగా అమర్చ వచ్చును.

ఇలాంటి విడిభాగాలను నిర్మించే కర్మాగారం కారాకల్పాక్ స్వపరిపాలక రిపబ్లిక్‌లోనిర్మించబడుతూంది.ఇలాంటి ఇళ్లు ఎడారి శీతోష్ణస్థితికి బాగా అనుకూలమైనవి.

భారత దేశంపై మరికొన్ని ఆరోపణలు

సమితికి పోర్చుగీసు ప్రతినిధి లేఖ

న్యూయార్క్, డిసెంబర్ 13

పోర్చుగీసు వలసలపై దాడిజరుపుటకు సాకుదొరకనందున చాలారోజుల నుండి భారత దేశం భారత-గోవా సరిహద్దుపై పోర్చుగీసు సైనికులను రెచ్చగొట్టుచున్నదను తమ వాదనను బలపరచుటకు సమితిలోని పోర్చుగీసు ప్రతినిధి మరికొన్ని సంఘటనలతో కూడిన జాబితాను సమితికి అందజేశాడు. ఈ జాబితాలో డా॥ గారిక్ తెలుపనట్టి మూతనసంఘటనలుకున్నట్లు పేర్కొనైనది.

డిసెంబర్ 9న ఉదయం 7-30 నుండి మధ్యాహ్నం వరకు ఫొటోలను తీసుకుంటూ భారత విమానందయ్యాపై విహరించిందని. డిసెంబర్ 10న నిప్‌బర్-దయ్యాల మధ్య విమానం యెగురుట కనుగొనబడిందని అదే రోజు పోలం టోరాశాల్ పైమెషీన్ గన్‌తో కాల్పులు జరుపబడినవని తెలుపుతూ ఈ చర్యలన్నీ పోర్చుగీసులను రెచ్చగొట్టుట కానని, అయినా పోర్చుగీసులు చలించలేదని సమితికి లేఖలో వెల్లడించనైనది.

—.—

గవర్నమెంటు సెంట్రల్ ప్రింటింగ్ ప్రెస్

హైద్రాబాదు, డిసెం 13

గవర్నమెంటు సెంట్రల్ ప్రెస్సులో మామూలుగా జరిగే ప్రింటింగు పనిమించి అదనపు పనిని యీసంస్థకు ఇవ్వగూడదన్న నియమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విధిగా అమలు జరుప నిశ్చయించిందని తెలుస్తున్నది. ఈప్రింటింగ్ ప్రెస్సులో యిచ్చినపని సకాలంలో పూర్తికావడంలేదని వచ్చిన ఫిర్యాదుల దృష్ట్యా ప్రభుత్వ మీ చర్య తీసుకొంటున్నదని భావించ బడుచున్నది.

...—

ఎడ్యుకేషనల్ రిసెర్చ్ సొసైటీ

హైద్రాబాదు, డిసెంబరు 13

కేంద్ర విద్యాశాఖ కోరికపై హైదరాబాదువిద్యాకేషనల్ రిసెర్చ్‌సొసైటీ డిసెంబరు 11 నుండి 16 వరకు నారాయణగూడ వై.ఎం.సి.ఏ.లో ప్రతిరోజు సాయంత్రము 5-30 గంటలకు, పాఠశాలలలో క్రాఫ్టుఅవసరాలను గురించి చర్చించుటకు విద్యావేత్తలు, క్రాఫ్టు ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసినది ఒక ప్రత్యేక ప్రణాళిక పత్రమునసరించి చర్చలు జరుగుచున్నవి.

—.—

టాంగనీకా హైకమీషనరుచే అధికార పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, డిసెంబరు 13

భారతదేశంలో టాంగనీకా మొట్టమొదటి హైకమీషనరుగా నియమితులైన శ్రీ డేనియల్ మిఫినాన్గా ఈ మధ్య రాష్ట్రపతి భవనంలో తమ అధికార పత్రాలను ఉపరాష్ట్రపతిడాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌కు సమర్పించారు.

అధికార పత్రాలు సమర్పిస్తూ శ్రీ డేనియల్ టాంగనీకా రాణి, ప్రజలు, ప్రభుత్వాల తరఫున భారత ప్రభుత్వానికీ, భారత ప్రజలకూ హృదయపూర్వక అభినందనలు అందజేశారు.

—.—

బాలిబారక్స్‌పై దాడి

లిస్బన్, డిసెంబర్ 13

పోర్చుగీస్ ఇండియాలోని బాలిబారక్స్‌పై దాడిచేయడానికి భారత దేశంనుండి ఏడుగురు వచ్చారనివీరితో జరిగిన ఘర్షణలో ఒకరు గాయపడ్డారని గోవానుండి అందిన ఒక వార్తను పోర్చుగల్ లూసిటానియా వార్తా సంస్థ విడుదలచేసింది. భారత దేశము నుండి వచ్చిన ఏడుగురి ముఠా వద్ద 4 రైఫిళ్ళు పదిహేను గ్రెనెడ్ లు ఉన్నాయట.

క్రితం రక్షణ మంత్రి శ్రీవి.కె. కృష్ణమీనన్ ఈపాఠశాలను ప్రారంభిస్తూ,భవనాలనుబట్టి పాఠశాల గొప్పతనం వుండదనీ,అందులో శిక్షణ పొందిన వారిమీద ఆధారపడి వుంటుందనీ చెప్పారు.

లేఖిని

దుబ్బాకలో బస్సు ప్రయాణీకుల యిబ్బందులు

అయ్యా!

దుబ్బాక ప్రజల అరమొర విని కంటికిఆకాశిన కన్నీళ్లు తుడ్చాలన్న ఉద్దేశ్యముతో వరో ఐదు బస్సులు మాత్రము దుబ్బాక గ్రామానికి వచ్చి పోవటానికి కార్పొరేషన్ వారేర్పరిచారు. కాని ఆ బస్సులు కొందరి కన్నీళ్లు తుడ్చివా కొందరి కన్నీళ్ళు ఎక్కువ చేసిందటానికి వీలుంది. దుబ్బాక గ్రామములో బస్సు ఎక్కటానికి పరిసర గ్రామాల నుంచి వస్తుంటారు. దుబ్బాకలో బస్సు ఎక్కే ప్రజలు ఎందరుంటారో. మెదక్, సిద్ధిపేటల మధ్యన ఇతర స్టేజీలలో అందరుండరు. దుబ్బాక వరకు యితర పరిసర గ్రామాలవారు ఉదయం బస్సులకని నడుస్తూవస్తారు కాని తీరా బస్సు ఎక్కేవారు చాలామంది ఉండటము మూలాన బస్సుకు సరిపోయేమందిని ఎక్కించుకొని బస్సు కదులుతుంది. మిగతా ప్రయాణీకుల ఆశ నిరాశ అవుతుంది. ఇంకో బస్సుకయినా వెళ్దామంటే అది రాత్రి 7, 8 గంటలకు అందుకని మళ్ళి వారి వారి గ్రామాలకు తిరిగి ప్రయాణమౌతారు. యీ విధముగా బస్సుకు వెళ్ళే ప్రయాణీకులు ఎంతో నష్టపడి, కష్టపడి పోతున్నారు. కావున రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారు ప్రయాణీకులకు లాభకరముగా ఉండే ఇంకా రెండు బస్సులను అనగా సిద్దిపేటనుండి మెదక్ వెళ్ళే 8వ బస్సు మెదకు నుండి సిద్ధిపేట వెళ్ళే మూడవ బస్సు దుబ్బాక వచ్చిపోయే ఏర్పాటు చేయాలని రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారిని కోరుతున్నాను.

ఇట్లు
విఠల్

—.—

భారతదేశం పట్ల చైనా ప్రవర్తన

విషయ జ్ఞానము లేనటిదని

డా॥ అహమదు విమర్శ

న్యూఢిల్లీ, డిసెం 13

భారతదేశముపట్ల చైనాప్రవర్

కటాంగాలో యుద్ధ విరమణ

బ్రిటన్ సమితి కార్యదర్శిని కోరగలదట

న్యూయార్క్, డిసెంబర్ 13

కటాంగాలో యుద్ధ విరమణకై సమితి కాశ్మీరులో ప్రధాన కార్యదర్శిని బ్రిటన్ కోరగలదని తెలుస్తున్నది. బ్రిటన్ యొక్క ఈ కోర్కెను యు థాంట్ నిరాకరించగలరని విశ్వసింప వచ్చును.

గోవా గవర్నర్ జనరల్‌కు విస్తృత అధికారాలు

లిస్బన్, డిసెంబర్ 13

గోవాలోని పోర్చుగీస్ లంకల గవర్నర్ జనరల్‌కు ప్రస్తుతం ఏర్పడిన అత్యవర పరిస్థితుల ఎదుర్కొనడానికి విస్తృతాధికారాలు ఇవ్వబడినటుల నేడు వెల్లడి చేయబడినది.

హోమీవాడియాస్
సంపూర్ణ
రామాయణం
గేవాగలర్‌లో (హిందీ)
12 వ వారం
కృష్ణా
గుల్జార్ హౌజ్, హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00 9-30.
5 వ వారం:
సైదియా- బొరంగాబాద్,
తదుపరిమార్పు: సుందర్ -ఖమ్మం
(తెలుగు చిత్రం)
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

8 వ సంయుక్త వారం!
రాజశ్రీ వారి
శభాష్ రాజా
నిర్మాత: రామకృష్ణ
తా: నాగేశ్వరరావు, శాంతారావు, రేలంగి, రాజసులోచన, దేవిక.
అశోక్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30
మార్కండేయ రమేష్
వరంగల్ నిజామాబాద్
కళిమహల్ - రాయచూర్
శ్రీ రాజరాజేశ్వరి పిక్చర్స్ విడుదల

6 వ సంయుక్త వారం!
హైదరాబాద్ మూతిస్‌వారి
పెళ్లికానిపిల్లలు
దర్శకత్వం: సి.యస్.రావు
తా: జగ్గయ్య, గుమ్మడి, శాంతారావు, రమణారెడ్డి, చలం, పద్మనాభం, హరనాథ్, రామకృష్ణ, జమున, సూర్యకాంతం, సూర్యకళ, రాజశ్రీ, పద్మిని ప్రియదర్శిని, పార్వతి, కృష్ణవేణి.
సాగర్ హైదరాబాద్. ఆటలు: 2-30, 6-00, 9-30.
చిత్రా సికింద్రాబాద్. ఆటలు: 6-00, 9-30
మరియు శ్రీ నివాస్ - వరంగల్.
—రామకృష్ణా పిక్చర్సు విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
శేఖర్ ఫిల్మ్స్:
చిన్నన్న శపథం
(తెలుగు)
దర్శకత్వం: టి. ప్రకాశ్ రావు.
(ఇక్లిక్ కం ఖ్యాతి)
తా: బి. సరోజాదేవి, జమునిగణేశ్, నంబియార్.
కమల్ అజంతా
హైదరాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 6-00 మరియు 9-30.
—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

బిషప్ ఎన్సిలీ హాస్టల్ భవన శంకుస్థాపన

మెథడిస్టు హైస్కూలు ఆవరణలో

హైదరాబాదు, డిసెం 13

మెథడిస్టు హైస్కూలు ఆవరణలో బిషప్ ఎన్సిలీ హాస్టల్ భవనానికి ఉత్తర దక్షిణలోవా మహాసభ బిషప్ ఫ్రాన్సిస్ థెరాల్డ్ ఎన్సిలీ మొన్న సాయంత్రం శంకుస్థాపన చేశారు. అమెరికాలోజరిగినఉత్తరదక్షిణలోవా మహాసభలలో మెథడిస్టులవద్ద బిషప్ ఎన్సిలీ విరాళాలుగా సేకరించిన 50 వేల డాలర్లతో యీ హాస్టల్ భవనము నిర్మించబడుతుంది. దీనిలో 6 వందల మంది విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పించబడతాయి.

హాస్టల్ భవననిర్మాణానికై పూర్తి సహకార మందచేస్తున్న బిషప్ ఎన్సిలీకి మెథడిస్టు బాయిస్, స్టీల్ గర్ల్స్ హైస్కూళ్ల పాలక వర్గాల తరపున బిషప్ ఎ. జాన్ సుబాన్ కృతజ్ఞతలు తెలియచేశారు. ఆయన సంస్థలుచేస్తున్న కృషిని ప్రశంసించారు. స్కూలు ప్రిన్సిపాల్ రివరెండ్ లుక్ ప్రసంగించారు. రివరెండ్, జి. బి. గార్డెన్, కె. వి. జోసెఫ్ ప్రార్థనగీతాలనాలాపించారు.

హాస్టల్ భవన పునాదులలో స్థానిక దినపత్రికల ప్రతులు

ఈ హాస్టల్ భవన పునాదులలో స్థానికంగా వెలువడే దక్కన్ క్రానికల్, ఆంధ్ర జనత, సియాసత్ పత్రికలకు చెందిన 11 వ తేదీకి సంబంధించిన ప్రతులను పెద్ద సీసాలో వుంచి దానిని స్థాపితం చేసినట్లు తెలుస్తున్నది. ఈ విధంగా పత్రికల ప్రతులను సమాధి చేయడంవల్ల భవిష్యత్తరాలకు చెందిన చరిత్రకారులకు పురాతత్వ శాస్త్రజ్ఞులకు వీటిలో సమాచారంవల్ల ఎక్కువ ప్రయోజనముండగలదన్న విశ్వాసంతో యీ విధంగా చేయబడినట్లు భావించబడుచున్నది. (ఎ.ఎస్.ఎస్)

జనపనార సరుకులు

నవంబర్ నెలలో ఉత్పత్తి పెరుగుదల

కలకత్తా, డిసెంబర్ 13

అక్టోబర్ నెల కన్నా నవంబర్ లో భారత దేశమందు జనపనారసామగ్రి ఉత్పత్తి 15764 టన్నులు పెరిగింది. భారత జనపనార మిల్లుల సంఘం విడుదలచేసిన వివరాలు నవంబర్ నెలలో ఉత్పత్తి అయిన జనపనార సరుకులు 92213టన్నులని తెలుపుతున్నవి.

ఉర్దూ పాఠ్యగ్రంథాలు

హైదరాబాదు, డిసెం 13

విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయము నుండి జారీచేసిన ప్రకటనలో ఇలా ఉంది. "ఉర్దూ పాఠ్యగ్రంథాలను ప్రచురించే ప్రచురణ కర్తలు ప్రతి పాఠ్యగ్రంథానికి సంబంధించిన మూడు వ్రాత ప్రతులను అడ్‌హాక్ కమిటీకి అందజేయాలి. ఒకటి నుండి మూడవ తరగతి వరకుగల పాఠ్యగ్రంథాలను వివిధ రంగులలో ప్రచురించే విధానం నుండి ఉర్దూ ప్రచురణకర్తలు మినహాయింప బడ్డారు. అడ్‌హాక్ కమిటీకి పంపిన ఉర్దూ పాఠ్య గ్రంథాలపరిశీలన రుసుమును రు. 25 లకు తగ్గించారు.

హైద్రాబాదులో అమెరికా ప్రజారోగ్య శాఖ నిపుణుడు

హైద్రాబాద్, డిసెం 13

నేనిక్కడికంగనులు తెలుసుకొందామని మాత్రమే ఇండియా వచ్చాను కాని ఇక్కడి వాటిమీద తీర్పులు చెప్పటానికి కాదు" అని ఇటీవల ఇక్కడ జరిపిన ఒకగోష్ఠిలో అమెరికన్ ప్రజారోగ్యశాఖ ప్రోగ్రాం డైరెక్టర్ డేనియల్ డి. స్విసీ అన్నారు.

ఈయన ప్రస్తుతం మూడు వారాల పాటు ఇండియాలోపర్యటిస్తున్నారు- ప్రపంచ ఆరోగ్యసంస్థకు, అమెరికా సాంకేతిక సహకార సంస్థ (టి. సి. ఎం.)కు సలహాదారుగా ఆయన ఇండియాలో ప్రజారోగ్య పరిస్థితులు పరిశీలిస్తున్నారు. ఇండియాలో ప్రజలు, డాక్టర్ల అవసరాలేమిటో ఈ రంగంలో ఎటువంటిరృషి జరుగుతున్నదో స్వయముగా తెలిసికొంటున్నారు-

శ్రీ స్విసీ హైదరాబాదులో ఉన్న మూడురోజులలో అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. డిసెంబర్ 7నుంచి 9 వరకు ఉండి, ఉస్మానియా మెడికల్ కాలేజిని, ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని, గాంధీ మెడికల్ కాలేజిని, గాంధీహాస్పిటల్‌నూ చూచారు. ఈ సంస్థల అధికారులతోనూ, వైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కె. ఎస్. రావ్, అసిస్టెంటు డైరెక్టర్ డాక్టర్ రామచంద్రరావుగార్లతోనూ చర్చలు జరిపారు.

ఈ దేశములో ప్రత్యేకంగా ఉండే వ్యాధులను గురించి తెలుసుకోటానికి ఈయన ఎక్కువఆసక్తి కనబరచారు. అమెరికా సాంకేతిక సహకార సంస్థ (టి. సి. ఎం.)కీ, ప్రపంచఆరోగ్యసంస్థకీ తన నివేదిక సమర్పించటానికి గాను. ఇక్కడ ఏయే వైద్య సదుపాయాలు అవసరమో కూడా పరిశీలిస్తున్నారాయన.

శ్రీ స్విసీ డాక్టర్ కె. ఎస్. రావ్‌తో జరిపిన సంభాషణలలో పెనిసిలిన్ ఫ్యాక్టరీలో, వేండర్ బిల్టులోనినేషనల్ యూనివర్సిటీకి, ఉస్మానియా, మెడికల్ కాలేజీకి మధ్య విద్యార్థి వినిమయ స్కాలర్‌షిప్ కార్యక్రమం ప్రతిపాదన ముఖ్యమయినది. డాక్టర్ రావు రాకీఫెల్లర్ ఫౌండేషన్ గ్రాంటు మీద విదేశీ పర్యటన చేసివచ్చినమీదట ఈ ప్రతిపాదన చేశారు. తననివేదిక ఈ రెండు ప్రభుత్వాల పరిశీలనలో ఉన్నట్టు డాక్టర్ రావు చెప్పారు.

శ్రీ స్విసీ డిసెంబరు 9న ఇక్కడి నుంచి తిరువనంతపురం వెళ్ళారు. ఆయన అక్కడినుంచి బొంబాయి వెళ్ళి పిదప మధ్యప్రాచ్య దేశాలకు వెళ్ళుతారు. అక్కడ పరిశీలన అయిన తరువాత వాషింగ్‌టన్ వెళ్ళుతారు.

డా॥ అంబేద్కర్ వర్ధంతి

శ్రీ బోయి భీమన్న అధ్యక్షతన

హైద్రాబాద్, డిసెం 13

బాబా సాహెబ్ డా॥ బి. ఆర్. అంబేద్కర్ 5 వ వర్ధంతి ఉత్సవం గత శనివారం విక్టరీ క్రీడా స్థలం సమీపంలోని ఆది హిందూ భవన్ హాలులో శ్రీ బోయి భీమన్న అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర శాసన సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు వర్ధంతి ఉత్సవ సభను ప్రారంభిస్తూ కీర్తిశేషులు డా॥ అంబేద్కర్ ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించారు. షెడ్యూల్డు కులాలకు చెందిన హాస్టల్ విద్యార్థుల సంఘ అధ్యక్షులు శ్రీ సి. రాములు జనాభాలకు సభికులకు స్వాగతం పలికారు. శ్రీయుతులు ఆరిగె రామస్వామి, ఆర్. ఎం. జోషి, వి. రామారావు, ప్రభృతులు బాబా సాహెబు సేవా నిరతిని గురించి ప్రసంగించారు. ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ ఎ. రాజయ్య కృతజ్ఞతలు తెలిపారు.

తక్కువవేల దృశ్య పరికరాల ఉత్పత్తికై వర్క్‌షాప్

న్యూఢిల్లీలో డిసెంబర్ 15 నుంచి ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెం 13

జాతీయ శ్రవ్య, దృశ్య విద్యా సంస్థ ప్రపంచ వైజ్ఞానికసంస్థ సహకారంతో ఇక్కడ 1961 డిసెంబర్ 15 నుంచి 1962 జనవరి 31 వ తేదివరకు తక్కువవేల దృశ్య పరికరాల ఉత్పత్తికై ఒకప్రాంతీయవర్క్‌షాపును ఏర్పాటుచేస్తున్నది.

కేంద్రవిద్యామంత్రిత్వశాఖ కార్యదర్శి, ప్రపంచ వైజ్ఞానికసంస్థతో సహకరించే భారత జాతీయ కమీషన్ ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ పి. ఎస్. కిర్పాల్ ఈ వర్క్‌షాపును ప్రారంభిస్తారు.

భారత దేశంలో ఈ రకం మొట్టమొదటి వర్క్‌షాపుఇదే దీనిద్వారా ఆగ్నేయ ఆసియా దేశాలవారికి సినిమా ఫిల్ములు, స్లైడ్లు, పటాలు, నమూనాలవంటి తక్కువవేలకు లభించే సాధారణ దృశ్య పరికరాలు ఎలా ఉత్పత్తిచెయ్యాలో, వాటినిఎలా ఉపయోగించాలో తెలియ చేయడానికి ఉద్దేశిస్తున్నారు.

కల్వకుర్తిలో హరిజన వసతిగృహం

శ్రీ మందుముల అధ్యక్షతన వార్షికసభలు

కల్వకుర్తి, డిసెం 13

కల్వకుర్తి హరిజన వసతి గృహ వార్షికోత్సవసందర్భమునఈనెల10,11 రెండు రోజులు యేర్పాటు చేయబడిన కార్యక్రమాలకు స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీమందు జనరసింగరావు తమ ప్రారంభోపన్యాసములో జాతీయసమైక్యతను గూర్చి చెప్పారు. ఎవరు యేకులము వారయినా, ఎవరు ఏమతమువారయినా అది కేవలము వ్యక్తిగతముగానే ఆలోచించాలని సామాజిక రంగంలో వీటికి అతీతంగా మనమంతా ఒకేజాతి వారమని భావించాలని, అలా కాకపోతే మనసంస్థ కార్యక్రమాలు ఆగిపోతాయని ఆయన అన్నారు. కల్వకుర్తిలో హరిజనవిద్యార్థుల వసతిగృహము సర్వోదయ పద్ధతిలో నిర్వహించబడుచున్నందుకు స్థానిక స్వపరిపాలన మంత్రి తమ సంతోషాన్ని తెలిబుచ్చుతూ కార్యకర్తలను ప్రశంసించారు.

విద్యార్థి వసతిగృహ ప్రారంభోత్సవము 10వ తేదీనాడు సాయంకాలము "మిడిల్ స్కూలు" ఆవరణలో జరుపబడింది. హాస్టల్ అధ్యక్షులు, జిల్లా సర్వోదయ నివేదకులు శ్రీ సురభి శేషశర్మ అతిథులకు స్వాగతము చెపుతూ, వసతిగృహ ఆదర్శములను గూర్చి, వాటి విధానమును గూర్చి తెలిపిరి. సర్వోదయము సిద్ధించాలంటే అంత్యోదయం సిద్ధించాలని అంత్యోదయంఅంటే జాతి లో అణిగి, మణిగి వెనుకబడివున్న ప్రజలు సర్వతో ముఖముగ అభివృద్ధి పొందడమన్నమాట. అని ఆయన నిర్వచించారు. అందుకే మన కార్యక్రమాలలో అస్పృశ్యతా నివారణ, హరిజన సేవ ముఖ్యమని శ్రీ శర్మ వివరించారు. సమావేశానికి మునిసిపల్ చెయిర్మన్ అధ్యక్షత వహించారు. మంత్రి శ్రీ నరసింగరావు ఉపన్యాసానంతరము శ్రీమతి శాంతాబాయి ఎం. ఎల్. ఏ. పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ గోపాల రెడ్డిగారు ఉపన్యసించారు. హైద్రాబాదు గాంధీభవన్ కార్యదర్శి ప్రముఖ సర్వోదయ తత్వవేత్త శ్రీ బి. యస్. రావు గాంధేయ మార్గాన్ని గూర్చి మాట్లాడిరి. హాస్టల్ కార్యదర్శి శ్రీ నాముతుల్యాలు నివేదికను సమర్పించారు.

మర్నాడు ఉదయము హాస్టల్ భవనంలో శ్రీ చుండి జగన్నాథం అధ్యక్షతన నిర్మాణ కార్యకర్తల సమావేశము జరిగింది. సమావేశాన్ని ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి అధ్యక్షులు శ్రీ ప్రభాకర్‌జీ ప్రారంభిస్తూ తెలంగాణాలో మద్యనిషేధం అమలు జరగాలని దానికొరకు గ్రామపంచాయతీలు, పంచాయతీ సమితులు పూనికతో పనిచేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామోద్యోగ కమీషన్ డైరెక్టర్ శ్రీ రాఘవన్, శ్రీ కోదండరామిరెడ్డి భాదీ సర్టిఫికేషను అధ్యక్షులు శ్రీ రామలింగారెడ్డి సమావేశానికి హాజరయినారు. సమితి అధ్యక్షులు శ్రీ గోపాల్ రెడ్డి కృతజ్ఞతలతో సమావేశముముగిసినది.

గోవాలో నాటకాలు వేస్తున్న భారతీయ బృందం

పోర్చుగీసు అధికారులచే అరెస్టు

పూనా, డిసెంబర్ 13

కొన్నాళ్ళనుండి గోవాలో నాటకాలప్రదర్శిస్తున్న పూనా కళాకారుల బృందాన్ని అనుమానించి పోర్చుగీస్ అధికారులు అరెస్టుచేశారు. ఈ కళాకారుల బృందంలో ముప్పది మంది ఉన్నారు.

కళా మందిరానికి చెందిన బృందం నవంబర్ 15 వ తేదీన గోవాలో ప్రవేశించింది. వగలు మాత్రమే నాటకాల ప్రదర్శిస్తూఉన్నది.

మేడ్చల్‌లో రాష్ట్రపతి జన్మదినోత్సవం

సికింద్రాబాద్, డిసెం 13

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 77 వ జన్మదినోత్సవం మేడ్చల్ లేస్ క్రేటింగ్ స్కూలులో గతవారం సర్వోదయ మందిరంలో వైభవంగాజరిగింది. శ్రీ రాజేంద్ర ప్రసాదు ఛాయాచిత్రమును పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రామకృష్ణారావు పుష్పమాలాంకృతంచేసి స్వాతంత్ర్యానంతరము భారతదేశ ప్రజాస్వామికము సంఘటితంగాచేయుటలో శ్రీ రాజేంద్రప్రసాద్ ప్రముఖ పాత్ర వహించారనియు. భారతదేశ సంస్కృతికి, ఆధ్యాత్మిక శక్తికి శ్రీ రాజేంద్రప్రసాద్ జీవితము చిహ్నమని ఉద్గరించారు. పాఠశాలలలో ఉపన్యాసకులు శ్రీ రాధాకృష్ణమూర్తి శ్రీ బాలయ్య, శ్రీ కుశలవరావు, శ్రీ ఫయాజుద్దీన్ మరియు ఉపాధ్యాయ నిర్వాహకులు శ్రీ జాకబ్ శ్రీ రామారావు. శ్రీ ప్రకాశం శ్రీ ప్రభాకరరాజుగౌడ ప్రసంగిస్తూ రాష్ట్రపతి గుణగణములను ప్రశంసించారు.

హైద్రాబాదు-ఎ

శుక్రవారం డిసెంబర్ 15

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: యాదగిరి లక్ష్మీనృసింహ సుప్రభాతం, 6-55 కార్యక్రమ వివరణ. 7-00 తె-వా, 7-15 గాంధీ మార్గము. 7-30 కె. అణ్ణామలై చెట్టియార్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ. 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి కిలే). 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ). 12-30 కార్మికుల కార్యక్రమము. (విజయవాడనుండి కిలే), 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ). 1-30 బడేగులాం అలీఖాన్, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ కి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ కి వలె. 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నాటిక (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 గాంధీ పథ (ఉర్దూ), 7-30 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్ నుండి కిలే). 9-00 ఆం-వా. 9-15 ఉ-వా, 9-30 ధర్మదీక్ష నాటిక రచన: ఎస్. రామచంద్రరావు, 9-45 స్వాతంత్ర్యోద్యమ చరిత్ర: పట్టాభి ప్రసంగము పి.వి. నరసింహారావు, 9-55 విరామ సంగీతం, 10-00 మాధురి మట్టూ:ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వలె, 12-10 పి. విశ్వనాథం: వీణ, 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 బి. బి. కనకదుర్గ: వయోలిన్, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-00 కె అణ్ణామలై చెట్టియార్. 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6 00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 విజయవాడవలె, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసారతరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-25 గాంధీ మార్గము గాంధీజీ జీవితగాథలు భజన్, 7-30 హైదరాబాదు ఎ వలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్ర గానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు. 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 బెహాగ్ రాజారావు: వీణ. 1-30 కదంబం, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీత కచేరి, 8-55 ఢిల్లీనుండి కిలే. 9-00 ఆం-వా, 9-15 నౌకాదినము రూపకం. 9-30 వాటిక. 9-45 స్వాతంత్ర్యోద్యమచరిత్ర: పట్టాభి ప్రసంగం, 9-55 విరామ సంగీతం, 10-00 బెహాగ్ రాజారావు: వీణ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం.4412

హైద్రాబాదు, డిసెంబర్ 13

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	48-00 50-00
గుజ్జులు	51-50 53-00
నెం. 19 నెంబర్లు	48-00 51-00
దొడ్డు బియ్యం	46-00 48-00
గర్కలు	47-00 50-00
నానకరాంలు	50-00 54-00
బంగారు తీగెలు	66-00 68-00
గొట్టెబియ్యం	40-00 43-00
24 నెంబర్లు	68-00 70-00
ఎస్.కె.కె. బియ్యం	67-00 69-00
కొత్తసాంబర్లు	55-00 62-00
పాతసాంబర్లు	68-00 88-00
కుసుమ బియ్యం	60-00 62-00
పచ్చజొన్నలు	28-00 32-00
చప్పిజొన్నలు	32-00 35-50
తెల్లజొన్నలు	37 00 41-00
పసుపు	118-00 181-00
కందులు పెద్దవి	40-00 44-75
కందులు చిన్నవి	36-00 38-75
మినుములు	60-00 64-75
సెనగలు	45-00 49-00
పెసలు	39-00 44-00
ఉలవలు	31-00 34-00
వెల్లం	27-00 35-50
మిరపకాయలు	50-00 125-00
చింతపండు	85-00 120-00
ఉల్లిగడ్డ	17-00 20-50
యెల్లిగడ్డ	90-00 102-00
తెల్లనువ్వులు	105-00 125-00
ఆముదాలు	63-00 64-50
ధనియాలు	50-00 60-00
కుసుమలు	46-00 51-50
యిలాతిపల్కు పెద్దది	90-00 100-00
యిలాతిపల్కు సం॥18	72-00 78-00
బిన్పి గోధుమలు	57 00 60-00
శర్‌బతి గోధుమలు	48-00 55-00
పత్తిగింజలు	33-00 38-00
కందిపప్పు పెద్దది	63-00 65-00
కందిపప్పు చిన్నది.	51-00 53-50
సెనగపప్పు	52-00 62-00
మినుపపప్పు	82-00 84-50
పెసరపప్పు	60-00 62-00
పల్కునూనె 10 కిలో	18-00 18-12
కల్నివింది	28-00 28-25
అనుములు	38-00 41-00

కుమారి ఖుర్షీద్ సుల్తానా

కుటుంబ నియంత్రణలో ఉన్నత శిక్షణకై ఎంపిక

హైద్రాబాదు, డిసెం 13

హైద్రాబాదు జిల్లా శంకరపల్లిలో పెద్దులవిజిటరుగాఉన్న కుమారిఖుర్షీద్ సుల్తానా కుటుంబ నియంత్రణలో ఉన్నతశిక్షణ పొందేందుకు ఎంపికచేయబడినది. దీనిలో శిక్షణ పొందుటకయినిన్న ఆమె బొంబాయి వెళ్ళింది.

అదిలాబాదు జిల్లా క్రీడాపోటీ ప్రారంభోత్సవం

అదిలాబాదు, డిసెం 13

అదిలాబాదు జిల్లా కలెక్టరు శ్రీ గులాందస్తగిరిఖురేషీ యీ నెల 8న స్థానిక హైస్కూలు గ్రౌండ్లలో జిల్లా ఫైనల్ క్రీడా పోటీలను ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ రామదాసు కలెక్టరుకు స్వాగతం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సెంట్రల్ రికార్డుల కార్యాలయం
ఇరం మంజిల్, హైద్రాబాద్.

హైద్రాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సెంట్రల్ రికార్డుల కార్యాలయంలో ఈ క్రింది శాశ్వతిక నాన్ గెజిటెడ్ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుతున్నాయి.

క్రమ సం.	ఉద్యోగం పేరు	జీతం స్కేలు	ప్రారంభ వేతనానికి అలవెన్సులు: డియర్‌నెస్ అలవెన్సు	హౌస్‌రెంట్ అలవెన్సు	ప్రారంభంలో జీతాల మొత్తం	ఉద్యోగాల సంఖ్య
			రు.	రు.	రు.	
1.	ఆర్కైవిస్టు	రు. (200-10-310-15-400)	48.00	10.00	258.00	2నుంచి 4
2.	అసిస్టెంటు ఆర్కైవిస్టు	రు. (125-5-155-7½-200)	38.00	10.00	178.00	2నుంచి 6
3.	లైబ్రేరియన్	రు. (150-7½-210-10-300)	40.00	10.00	200.00	1
4.	అసిస్టెంటు లైబ్రేరియన్	రు. (85-125)	38.00	8 00	109.00	1
5.	8పేరుసూపర్‌వైజర్లు	రు. (125-5-155-7½-200)	38.00	10.00	178.00	1
6.	కెమిస్టు	రు. (200-10-310-15-400)	48.00	10 00	258.00	1

గమనిక:— జీతాల స్కేళ్ళు త్వరలో పెరగగలవు.

అర్హతలు:

1. ఆర్కైవిస్టు: ఆర్ట్సులోగాని, సైన్సులోగాని, కామర్సులోగాని ఒక రికగ్నయిజుడు యూనివర్సిటీ పట్టభద్రుడై ఉండాలి. హిస్టరీ, పొలిటికల్ సైన్సు, ఎకనామిక్సు లేక సోషియాలజీలో పరిశోధనలోను, ప్రిజర్వేషన్, లేక రాష్ట్రీ రికార్డుల భాషలలోను (పర్షియా, ఉర్దూ, మరాటీ) లేక ఆర్కైవ్సులోను ప్రత్యేక అభిరుచి కలిగి వుండాలి.

2. అసిస్టెంటు ఆర్కైవిస్టు: ఆర్ట్సులోగాని, సైన్సులోగాని, కామర్సులోగాని ఒక రికగ్నయిజ్డు యూనివర్సిటీ పట్టభద్రుడై ఉండాలి హిస్టరీ, పొలిటికల్ సైన్సు, ఎకనామిక్సు లేక సోషియాలజీ లేక రాష్ట్రరికార్డుల భాషలు (పర్షియా, ఉర్దూ, మరాటీ) లేక ప్రిజర్వేషనుకు సంబంధించిన పనిలో, అధ్యయనంలో లేక పరిశోధనలో అభిరుచి కలిగి వుండాలి.

3. లైబ్రేరియన్: (1) ఆర్ట్సులో గాని, సైన్సులో గాని కామర్సులో గాని ఒక రికగ్నయిజ్డు యూనివర్సిటీ పట్టభద్రుడై ఉండాలి. హిస్టరీలో కాని, పొలిటికల్ సైన్సులో కాని, ఎకనామిక్సులో గాని, సోషియాలజీలో గాని ఆర్కైవ్సులో కాని లేదా రాష్ట్రీ రికార్డుల భాషలందు (పర్షియా, ఉర్దూ, మరాటీ) గాని అభిరుచి కలిగి ఉండాలి.
(2) లైబ్రేరియన్ షిప్పులో సర్టిఫికేటు గాని, డిప్లొమాగాని కలిగి వుండాలి.
(3) లైబ్రేరిలో ఇంతకుముందు అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

4. అసిస్టెంటు లైబ్రేరియన్: లైబ్రరిషిప్ సర్టిఫికేటు గాని, డిప్లొమా కాని కలిగి ఉండాలి.

5. 8పేరు సూపరువైజరు: (1) సాధారణ కనీస విద్యార్హత కలిగి వుండాలి.
(2) పర్షియా, లేక ఉర్దూ లేక మరాటీ లేక హిందీ లేక తెలుగు భాషాజ్ఞానం కొంత వుండాలి.
(3) ప్రభుత్వ కార్యాలయంలో కాని, పబ్లిక్ సంస్థలో కాని మెండరుగాను, బైండరుగాను కనీసం 2 సంవత్సరాలు పనిచేసి ఉండాలి.

6. కెమిస్టు: (1) కెమిస్ట్రీ మెయిన్ సబ్జెక్టుగా సన్నిదరి సబ్జెక్టులో ప్రథమ లేక ద్వితీయశ్రేణిలో ఎం. ఎస్. సి. ఉత్తీర్ణులై ఉండాలి.
(2) ఆర్కైవల్ కెమిస్ట్రీ తెలిసివున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

1-12-1961 నాటికి అభ్యర్థుల వయస్సు 40 సంవత్సరాలు పూర్తి అయి వుండకూడదు.

ఉద్యోగాలు శాశ్వతికమైనవి, కాని అవి అవ్యవధికంగా వుండగలవు. అభ్యర్థులు, తమ స్వంత కర్చులపై సెంట్రల్ రికార్డుల డైరెక్టరు కార్యాలయంలో సెలక్షనుకోసం కమిటీ ఎదుట హాజరుకావాలి. హాజరుకావలసిన తేదీ తరువాత తెలియచేయబడుతుంది.

లైబ్రేరియన్, కెమిస్టు రెండు రు. 500 లు, సెక్యూరిటీని అసిస్టెంట్ లైబ్రేరియన్ రూ. 250 లు సెక్యూరిటీని ఇవ్వవలసి వుంటుంది.

దరఖాస్తులు అందడానికి ఆఖరు తేదీ 24-12-1961.

డైరెక్టరు.
సెంట్రల్ రికార్డుల కార్యాలయం,
హైదరాబాదు.

ప్రకటన

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం వద్దగల 10 టన్నుల మార్టల్ స్టీమ్ రోడ్‌రోలర్ కొనుటకు 21-12-61 మధ్యాహ్నం 12-00 గం. లోపున అందునట్లు సీల్డు కవర్లలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

2. ఇతర వివరములు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయమునుండి ఆఫీసు పనివేళలలో పొందవచ్చు.

(సం) ఎస్. ఎస్. గిల్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.
సికింద్రాబాద్ కంటోన్మెంట్.

సికింద్రాబాద్
11-12-61

హైదరాబాదు హౌసింగ్ బోర్డు చైర్మన్
అనుమతిన గొప్ప వేలం అమ్మకం

హైదరాబాద్

బంగారం లాంటి భవనం

అమ్మకమునకు

నెం. బి-1-108

పబ్లిక్ గార్డెన్‌కు ఎదురుగా నాంపల్లి స్టేషన్‌కు దగ్గరగా దన్‌లప్ కంపెనీకి- ఫైర్‌స్టోన్ టైరు బిల్డింగ్‌కూ మధ్యగా సిమెంటు రోడ్డు ప్రక్కను గార్డెన్ లాడ్జికి ఆనుకుని అన్ని సదుపాయములు కలిగిఉన్నది.

ప్రతిరోజూ ఉదయం గం. 9-30 నుండి 10-30 వరకూ సా॥ 4-30 నుండి 5-30 వరకు చూడవచ్చును.

కుట్టుమిషన్ల స్టాండ్లు

ఎల్లప్పుడు స్టాకు సిద్ధముగా గలదు

నలుపు మరియు గోధుమ రంగులో

పేరు, టైలర్ పేరు లేక ఏ ఇతర ప్రత్యేకమైన పేరు లేకుండా వున్నవి.

తయారు చేయువారు:

ఆంధ్రాలైట్ ఇండస్ట్రీస్

బి-12. ఇండస్ట్రియల్ ఎస్టేట్

సనత్‌నగర్, హైద్రాబాద్-18.

B. A. P.

రేపు 2-30 నుండి

మ్యాట్నీతో ప్రారంభం

అత్యుత్తమ సాంఘిక కథావస్తువు

వీనస్ పిక్చర్స్

పెళ్ళి కానుక

(తెలుగు)

తా: నాగేశ్వరరావు,
బి. సరోజాదేవి, రేలంగి,
గుమ్మడి, జగ్గయ్య,
కృష్ణకుమారి, గిరిజ.

దర్శకత్వం: శ్రీధర్

రాజేశ్వర్

సికింద్రాబాద్

—నవయుగ విడుదల.

రేపు మధ్యాహ్నం 12-30 నుండి ప్రారంభం

సక్రమమైన జీవితము గడుపుటకు నిర్ణయించుకొని సంతోషప్రదమైన జీవితమునకు దూరమైన యువతి గాథ

న్యూ ప్రేనియన్ పిక్చర్స్

జిందగీ ఔర్ ఖాబ్

తారాగణం:

మీనాకుమారి
రాజేందర్‌కుమార్
జయంత్
ఆగ
నాజ
ప్రతిమాదేవి
జీవన్‌కళ

దర్శకత్వం: ఎస్. బెనర్జి
సంగీతం: దత్తారాం
కథ: కమల్ అమ్రోహి

లిబర్టీ- బషీర్‌బాగ్ ప్రకాష్- మంగల్‌హాట్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

సోమవారము నుండి ప్రతిరోజు 3-30 కు మ్యాటినీ.

మనోహర్- సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

నగర వార్తలు

కార్వాన్ యువజన సంఘ కార్యవర్గం

కార్వాన్ యువజన సాంఘిక సాంస్కృతిక సంఘ అధ్యక్షులుగా శ్రీ కె. చంద్రమౌళీశ్వరరావు యెన్నికైనారు. యీ క్రింది వారు సంఘ కార్యవర్గానికి యెన్నికైనారు. ఉపాధ్యక్షులు శ్రీ పి. వెంకటేశ్వరరావు. ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు పి. రాఘవులు. వై. అవధూతరావు వ్యక్తృత్వ. సాంఘిక సాంస్కృతిక శాఖల కార్యదర్శి శ్రీ పి. అంజయ్య. కోశాధికారి శ్రీ యెల్లయ్య మరో ముగ్గురు సభ్యులుగా ఎన్నికైనారు.

ప్యాలెస్ భవనముపై ఇథియోపియన్ల విజయం

ఇది ఒక ముఖ్యమైన విజయమని సమితి ప్రతినిధి

న్యూయార్క్, డిసెం 18

ఎలిజబత్‌విల్‌లోని "ప్యాలెస్" అనబడు ఎత్తయిన భవనాన్ని ఇథియోపియా సైనికులు వశపరచుకొన్నారు. దీనిపై నుండి కటాంగా సైనికులు సమితి సైనికుల కలత పరచుచుండే వారని సమితి ప్రతినిధి గతరాత్రి తెలిపారు.

ఇథియోపియా సైనికుల విజయం ముఖ్యమైనదని ఆయన అభివర్ణించారు. "ప్యాలెస్ భవనం" న్యూ హాస్పిటల్ అను పేరున గూడ పిలువబడేది, కాని అందు వైద్యపరికరాలుగాని. రోగులు గాని, డాక్టర్లుగాని వుండేవారుకారు.

"కటాంగా సైనికులు వినియోగిస్తున్న ఇంధనము డిపో నొకదానిని ఎలిజబత్‌విల్ పొలిమేరలో స్వీడిష్ సైనికులు విధ్వంస మొనర్చారు. విమాన కేంద్రంలో కటాంగా సైనికులతో సమితి సేనలు పోరాడుచుండబబుజాలకు రక్షణ కల్పించబడిన ట్యాంపులను చేరుకొనుటకుప్రయత్నించిన వారిని స్వీడిష్ సైనికులు వెనుకకు తరిమారు. సమితి ప్రధానకేంద్రపరిసరాల నుండి గూర్ఖాలు కటాంగా సైనికులను తరిమివేయుచున్నారు" అని సమితి ప్రతినిధి వెల్లడించారు. ఇథియోపియా సైనికులు యిద్దరు కటాంగేతరులను నిర్బంధించి లియోపోల్డువిల్‌కు అంపారని ఆయన తెలిపాడు.

మెట్‌పల్లి సమితి ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు

కరీంనగర్, డిసెంబర్ 18

మెట్‌పల్లి సమితి ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు యీ నెల 10న శ్రీ యం. వెంకటశాస్త్రి (ఉ. అధ్యక్షులు) అధ్యక్షతన జరిగినవి. ఈ దిగువ పేర్కొనబడినవారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

అధ్యక్షులు: శ్రీ కె. కిష్టయ్య బి.ఏ బిఇడి. స.ఉ. మెట్‌పల్లి హైస్కూల్, ఉ. అధ్యక్షులు: శ్రీ గంగారెడ్డి ప్ర.ఉ. వెల్గుల్ల. కార్యదర్శి: శ్రీ భాస్కర్ ప్రా.పా. మెట్‌పల్లి, స. కార్యదర్శి: శ్రీ టి. కిష్టయ్య ప్ర.ఉ వేంపేట. కోశాధిపతి: శ్రీ వి. రమణయ్య స ఉ. మెట్‌పల్లి హైస్కూల్.

న్యూయార్కు పత్తి

న్యూయార్క్, డిసెం 18

ప్రారంభ ధర: 34.56

ముగింపు ధర: 34.55

జనరల్ ఎన్నికలకై పరివర్తన నిబంధనావళి

అభ్యర్థులకు అఖిలపక్షగోష్ఠి సూచనలు

హైద్రాబాద్, డిసెం 18

వచ్చే జనరల్ ఎన్నికలలో అనుసరించవలసిన ప్రవర్తనకు సంబంధించిన నిబంధనావళినిగురించి. యీనెల 9 న గాంధీభవన్‌లోని రాష్ట్ర పరోవేదయ మండలిలో. జరిగినసమావేశంలో పక్షికులు చర్చలు జరిపారు. సమావేశానికి రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షత వహించారు, వివిధ రాజకీయ వర్గాలకు చెందిన 26 మంది ప్రతినిధులు దీనికి హాజరైనారు. చర్చల కార్యక్రమం ప్రారంభమయ్యేముందు రాష్ట్రసర్వోదయ మండలి అధ్యక్షులు యీ సమావేశ కన్వీనర్ అయిన శ్రీ ప్రభాకర్ జీకి బదులు శ్రీ చుండిజగన్నాథం సమావేశ లక్ష్యాలను వివరించారు. ఎన్నికల సందర్భంలో జరిపే రాజకీయ ప్రచార కార్యక్రమంలో ప్రత్యర్థివర్గాలను వాటి విధానాలను కార్యక్రమములను దుయ్యబట్టరాదన్న అంశమును సమావేశములో పాల్గొన్న ప్రతినిధులు ఆమోదించారు విమర్శలు అంటూ చేయటం జరిగితే అవి అసత్యానికి, దూషణకుదూరంగా వుండాలన్న భావాన్ని వారు వ్యక్తం చేశారు, కులమత వర్గాలకు సంబంధించిన ప్రసక్తి తీసుకు రాకూడదని ఇలాంటివి ప్రమాదవశాత్తు తటస్థించితే బహిరంగంగా ప్రజలకు వీటినిగురించి తెలిపి యిక ముందు యిలాంటివి జరగవని అన్నివర్గాలు హామీ యివ్వాలని సమావేశంబో సూచించబడినది. రాజ్యాంగ విరుద్ధమైన అవినీతి పద్ధతులు అభ్యర్థులు దొంగఓట్లు వేయించుకోవటానికి మద్యం లంచాలుమొదలైనవియిచ్చి ఓటర్లను మంచి చేసుకోవటం నిలిపివేయాలని, ఎన్నికల ప్రచారానికి వీలున్నప్పుడల్లా సమష్టి సభను యేర్పాటుచేయుటకు శ్రద్ధ తీసుకోవాలని ఆయా పార్టీలకుచెందిన అభ్యర్థులు తమగుర్తుగా ఉపయోగించే పతాకాన్ని అగౌరవపరచరాదని సభ్యులు తమసలహాలలో స్పష్టంచేశారు. ——

సమాచార పౌర సంబంధాల శాఖ

డైరెక్టరేట్ సెక్రటేరియట్‌కు తరలింపు

హైదరాబాదు, డిసెం 18

పరిపాలనా సంస్కరణల కమిటీ చేసిన సిఫార్సులప్రకారం సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టరు కార్యాలయాన్ని సచివాలయభవనాలకు తరలించుటకురాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది.

ఇటీవలజరిగిన మంత్రివర్గ సమావేశంలో యీనిర్ణయం తీసుకోబడినది.

రాష్ట్రములోని జిల్లా కలెక్టర్లకు, తదితరజిల్లా అధికారులకు, ఆయా ప్రాంతాలలో అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాలకు సంబంధించిన కార్యక్రమాల కృషిని గమనించి వాటికి అవసరమయ్యే ప్రచారం వగైరాల పనులను చూడవలసిందని ఉత్తర్వులు యిచ్చుటకు మంత్రి వర్గం నిర్ణయంతీసుకొన్నది.

ఈ ఉత్తర్వులదృష్ట్యా కలెక్టర్లు తదితర జిల్లాఅధికారులు. ప్రగతి కార్యక్రమాల అమలుకు సాంఘిక విద్య అర్హులైన గ్రామీణ స్థాయి కార్యకర్తలు తదితర అర్హత కలిగిన యేజన్సీసంస్థలు నిర్వహించు కృషిని వినియోగించుకొనుట. ప్రచారపు యేర్పాట్లు చేసే అధికారాలను కలిగివుంటారు.

ప్రభుత్వ సమాచారం కోరువారికి దర్యాప్తుదార్లకు కావలసిన భోగట్టా అందచేయుటకు సచివాలయ కార్యాలయంలో సెంట్రల్ రిసెప్షన్ ఆఫీసును నెలకొల్పుటకు కాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోబడినది. సెంట్రల్ రిసెప్షన్ ఆఫీసులో రిసెప్షన్ నిమిత్తం ఒక యు. డి. సి. నియమించబడతాడు. ఆయన నిజిటర్లకు సెక్రటేరియట్‌లో అవసరమయ్యే సమాచారాన్నిగురించి సూచనలు యిస్తాడు. పౌరసంబంధాల పనిని చూచుటకై సెక్రటేరియట్‌లోని ఒక అసిస్టెంట్ సెక్రటరీ పౌరసంబంధాల శాఖాధికారిగా నియమించబడతాడు ఆయన ప్రజలకు కావలసిన సమాచారాన్ని దాని పూర్తి వివరాలను తెలియచేస్తారు.

——

సింహము దాడిజరిపిన ఫలితంగా సర్కస్ డ్యాన్సర్ మృతి

బొంబాయి, డిసెం 18

గత ఆదివారంరాత్రి సర్కస్ సందర్భంగా సింహము దాడిజరిపిన ఒక బాలెట్ డ్యాన్సర్ నిన్న వర్సింగ్ హోంలో మరణించింది.

22 యేండ్ల కుమారి సరోజినికుంజి రామన్ సర్కస్‌లో నెమిలినృత్యంచేసి అతర్వాత నిష్క్రమించనున్న సమయాన నెమలిఈకలచే కప్పబడిన ఆమె వీపుపై ఒక సింహందూకి బాగా మాంసంతినివేసింది. వెంటనే ఆమెను నర్సింగ్ హోంకు అంపారు. కాని లాభంలేకపోయింది.

గోవా నుండి లిస్బన్‌కు పిల్లల తరలింపు

సైనిక స్వేచ్ఛా ప్రవర్తనకుచర్య

లిస్బన్, డిసెం 18

గోవానుండి పిల్లలు లిస్బన్‌కు తరలించబడుతున్నారని పోర్చుగీసు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న ఇచట అన్నారు.

సైన్యం వీలైనంత స్వేచ్ఛతో ప్రవర్తించుటకు యిట్టిచర్య తీసుకోబడుచున్నదట. సైనికులపై ఆధారపడి జీవించునట్టి స్త్రీలు, పిల్లలు మొదట తరలించబడతారని, ఆ తరువాత యింకెవరైనా తరలి రాదలచితే వారిని కూడ తరలిస్తారని గవర్నల్ జనరల్ ప్రకటించాడు. ఈనిర్ణయము పోర్చుగల్‌లో జన్మించిన వారికి లేక పోర్చుగీసు ఇండియాలో జన్మించిన వారికి సమానముగా వర్తింపుతుంది.

ప్రజలు యథావిధిగా ప్రభుత్వం యెడ భక్తిశ్రద్ధలు చూపుతూ తమ రక్షణ బాధ్యతను సైన్యానికి వదలాలని ఆయన అభ్యర్థించాడు. "గోవా, డామన్, దయ్యాల పరిసరాలలో గత కొన్ని రోజులలో యెన్నో సంఘటనలు జరిగాయి. సరిహద్దులలో వేలకొలది భారతీయ సైనికులు మోహరించి యున్నారు. భారత సైనికులు పోర్చుగీసులను రెచ్చగొట్టుటకు యెన్నో యత్నాలు చేస్తున్నారు. అయినా పోర్చుగీసు సైనికులు శాంతంగా నున్నారు" అని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

.....

అకాల మృత్యువును అరికట్టడం

మాస్కోలో వైద్యప్రవీణులసభ

మాస్కో, డిసెంబర్ 18.

ప్రాణిని పునరుజ్జీవింపజేసే సమస్యల గూర్చి చర్చించడానికి ఈమధ్య మాస్కోలో అఖిల యూనియన్ ద్వితీయ వైద్య విజ్ఞానసభ ప్రారంభమైంది. వైద్యవిజ్ఞానంలో యీ శాఖ సోవియట్ దేశంలో బాగా అభివృద్ధి అవుతూంది. ఈ శాఖలో పరిశోధనలు చేస్తున్నట్టి ప్రాక్టికల్ కృషి చేస్తున్నట్టి దాదాపు 500 మంది శాస్త్రవేత్తలు వైద్యప్రవీణులు యీసభకువచ్చారు.

శాస్త్రవిజ్ఞాన ప్రయోగంవల్ల అకాల మృత్యువు బారినుండి తొలగిపోతున్నది. ప్రాణి మరణించిన తరువాత (అంటే క్లినికల్ మరణం తరువాత) రెండు గంటలలోగా దానిని మళ్ళీ బ్రతికించవచ్చునని జంతువులపై జరిగిన పరిశోధనలు నిరూపించాయి.

వివిధ సోవియట్ నగరాలలో వైద్యపరిశోధనా సంస్థలు ప్రాణిని తిరిగి బ్రతికించడంలో జరిపిన పరిశోధనలగూర్చి నివేదికలు సభలో చదువబడ్డాయి.

ప్రాణిని తిరిగి బ్రతికించేందుకు శాస్త్రవిజ్ఞాన పరిశోధకులు రూపొందించిన పద్ధతులను డాక్టర్లు ఆచరణలో పెడుతున్నారని, వైద్యవిజ్ఞాన పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య నికోలై బ్లోఖిన్ సభను ప్రారంభిస్తూ అన్నారు. ఇలాంటి చికిత్స చేయడానికి ఇటీవల మాస్కోలో అయిదువైద్యకేంద్రాలు నెలకొల్పబడ్డాయి.

ఆచార్య వెగోవ్‌స్కీ, ఆయన శిష్యులు సూచించిన పద్ధతులను ప్రయోగించి డాక్టర్లు అనేక వందల మంది ప్రాణాలను కాపాడారు. గడచిన రెండేళ్ళలో ఒక మాస్కోలోనే 468 మంది రోగుల (బాల్యావస్థను దాటిన వారు) లో 286 మంది, క్లినికల్ మరణం పొందిన తరువాత మళ్ళీ బ్రతికారు. కొన ఊపిరితో పుట్టిన శిశువులలో 75 శాతం మందికి ప్రాణదానం జరిగింది.

ఈసభ మూడురోజులపాటు జరుగుతుంది.

.....

కటాంగా నుండి 139 మంది అమెరికన్లు

ఇతర ప్రాంతాలకు తరలించబడ్డారట

వాషింగ్‌టన్, డిసెం 18

కాంగో రాష్ట్రములో యీ మధ్య యుద్ధ మారంభమైనప్పటి నుండి కటాంగా నుండి 139 మంది అమెరికా జాతీయులు యితర చోట్లకు వెళ్ళారని, కన్సులర్ నివ్వెంది లో సహా మొత్తము 4 గురు అమెరికన్లు మాత్రమే ఎలిజబత్‌విల్‌లో నున్నారని అమెరికా విదేశీయాంగ శాఖ ప్రతినిధి విలేఖరుల సమావేశములో తెలిపారు.

——

నవంబర్ నెలలో 84,880 మంది వాగారునసాగర్‌ను సందర్శించారు.

సయోధ్యాలింమహత్తరమైన జాతీయ విద్య

రోటరీక్లబ్‌లో శ్రీ పి. వి. ఆర్. కృష్ణారావు ఉద్ఘాటన

హైద్రాబాద్, డిసెం 13

హైదరాబాద్ ఇంటర్నేషనల్ రోటరీక్లబ్ ఆధ్వర్యమున ఇటీవల రిట్జువోటల్‌లో జరిగిన సమావేశమందు "జాతీయవిద్యగా బేసిక్ విద్య" అనుశీర్షికపై మెడెల్ ప్రభుత్వప్రాథమిక శిక్షణాలయ ప్రధానోపాధ్యాయులు, స్టేట్ టీచర్స్ యూనియన్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ పి- వి- రామకృష్ణారావు ప్రసంగించుచు, భారతదేశ ప్రజాస్వికంలో భావసమైక్యతా సాధనకు, సత్వర సోషలిస్టు సమాజస్థాపనకు, కేంద్ర ప్రభుత్వము జాతీయవిద్యగ గుర్తించిన బేసిక్ విద్యయే మహత్తరమయిన సాధనమని వక్కాణించారు- గాంధీజీచేసంకల్పింపబడిన యీ ప్రాథమిక విద్యలో దేశపునర్నిర్మాణ కార్యక్రమ మంతయు యిమిడియున్నదని రామరాజ్య స్థాపనకు సయోధ్యాలింమిక్కిలి దోహదమగునని ఉద్ఘాటించారు- బేసిక్ విద్యపై యిటీవల హైదరాబాద్ గవర్నర్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ కావించిన విమర్శలకు జవాబుయిస్తూ శ్రీ రామకృష్ణారావు యీ విమర్శ బేసిక్ విద్య అమలు జరుపుచున్న ఉపాధ్యాయుల పై, పద్ధతులపై కాని విద్యావిధానం పై ఎంతమాత్రము కాదనిసమర్థించారు- బేసిక్ విద్య విజయవంతమగుటకు ఆదర్శమయిన ఆత్మవిశ్వాసముగల ఉపాధ్యాయుల అవసరమెంతయైన ఉన్నదనియు, సిలబస్‌లో కూడ ఆధునికావసరములకుతనుగుణముగ తగుమార్పులు అవసరమని వ్యక్తం చేశారు- బేసిక్ విద్యావ్యాప్తికి అంతరాయాలు,పట్టణములలో యీ విద్యను అమలుజరుపకపోవడం, నిశ్వవిద్యాలయాలు బేసిక్ విద్యావిధానంపై తగుదృష్టిని కేంద్రీకరింపక పోవడం, బేసిక్ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు నాన్ బేసిక్ పాఠశాలలలోను, నాన్ బేసిక్ ఉపాధ్యాయులు బేసిక్ పాఠశాలలలో పనిచేయటం ప్రధానముగా భావించారు- బేసిక్ విద్యలో అర్హతలు అనుభవము గడించిన అధికారులు కూడ అవసరమన్నారు- బేసిక్ విద్య ప్రజాదరణ పొందాలంటే అన్నిస్థాయిలలో బేసిక్ విద్య సాంకేతిక విద్యగ రూపొందింపబడాలనియు, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మెడిసిన్‌కు సంబంధించిన ప్రాథమిక అంశములు 3 నుండి 14 సంవత్సరముల వయసులోనే ప్రవేశపెట్టబడాలనియు, గ్రామీణ ప్రాంతములు పారిశ్రామిక అభివృద్ధివైపు పురోగమిస్తుండగ తదనుగుణముగా బేసిక్ విద్య పాఠ్యాంశములు మారాలని హెచ్చరించారు.

ఇటీవల పచ్‌మరి సయోధ్యాలింఅఖిలభారత మహాసభలో కాము ప్రతినిధిగా పాల్గొన్న అంశాలను వివరిస్తూ భారతదేశ కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ కె. యల్. శ్రీ మాలి. ప్లానింగ్ కమీషన్ సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణప్రసంగాలుజాతీయ విద్యగా బేసిక్ విద్యకుజ్జ్వల భవిష్యత్తు ఉన్నదని నిరూపించాయన్నారు. తృతీయ పంచవర్ష ప్రణాళికాంతానికి దేశములోని 2 లక్షల ప్రాథమికపాఠశాలలు ప్రాతిపదిక విద్యాస్వరూపము పొందగలవనియు, మదరాసు, బీహారు గుజరాతు రాష్ట్రములలో ప్రైమరి మండి పోస్టుగ్రాడ్యుయేట్ దశవరకు కేంద్ర ప్రభుత్వం బేసిక్ స్వరూపంగా మార్చుటకునిశ్చయించిందని ఉపన్యాసకులు వెల్లడి చేశారు.

ప్రారంభంలో రోటరీక్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఆర్. డి. రాంజీ ముఖ్యఅతిథిని పరిచయం చేశారు. ఉపన్యాసానంతరమున రోటేరియన్ శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం కృతజ్ఞతావందనములు తెలిపారు.

...—

తోక చుక్కలు-బృహస్పతి

సోవియట్ శాస్త్రవేత్త సిద్ధాంతం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12

సౌరకుటుంబానికి చెందిన తోకచుక్కల చలనం బృహస్పతి (గురుడు) గ్రహ ప్రభావానికి లోనై వున్నదనీ యీ గ్రహం తన ఆకర్షణశక్తితో తోకచుక్కలను సౌరవ్యవస్థ మధ్యలోకి లాగివేయడంగాని, బాహ్యకక్ష్యలలోకి వాటిని విరిసి వేయడంగాని చేస్తుందని లెనిన్‌గ్రాడ్ ఖగోళశాస్త్రవేత్త వై. కె. పోల్యాన్‌స్కయా అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకూ యీ తోకచుక్కలన్నీ ఎప్పుడో ఒకప్పుడు బృహస్పతికి సమీపంగా వచ్చినవేనని ఆమెనిర్ధారణగాచెబుతున్నారు.

తోకచుక్కలు ఆకస్మికంగా కనబడడానికీ, మాయమవడానికీ కారణము కూడా బృహస్పతేనని ఆమె అభిప్రాయం. ఉదాహరణకు 18 వ శతాబ్దంలో కనిపించి, వెంటనే మాయమయిన లెక్సెల్ తోకచుక్క బృహస్పతిచే దూరంగా విసిరివేయబడిందని ఆమె అన్నారు. ఒకవేళ్ళా తోకచుక్క 1968 లో గురునకు సమీపంగావచ్చి కనబడకుండా మాయమవవచ్చునని ఆమె అభిప్రాయపడుతున్నారు.

(ఎ. ఎన్. ఎస్.)

చోరీకివచ్చి తొందరలోపాత బట్టలు,పిల్లలపుస్తకాలతోపరారీ

సరూర్‌నగర్‌లో నల్గురు చోరవ్యక్తుల విఫల ప్రయత్నం

హైదరాబాదు, డిసెం 13

వీలున్నంత పెద్దమొత్తాన్ని తస్కరించాలని ప్రయత్నించిన నల్గురువ్యక్తులు నిన్న సరూర్‌నగర్‌లో తమ ఎత్తుగడ సాగకపాత వస్త్రాలున్న ఒక పెట్టె, ఒక గడియారం, పిల్లలు చదువుకొనే పుస్తకాలున్న ఒక పెట్టె చేజిక్కించుకొని పారిపోయారు.

నిన్న తీకటి పడినతర్వాత దొంగ మీసాలు, గడ్డాలు తగిలించుకున్న నల్గురు వ్యక్తులు సరూర్‌నగర్‌లో ఒక ధనిక వ్యాపారస్తుని బంగళాలో ప్రవేశించి అప్పుడు అక్కడ పిల్లలకుచదువు చెబుతున్న ఒక టీచరును కత్తులు చూపి బెదిరించి కాళాలిమ్మన్నారట.ఆటీచరు తానుయింటికి సంబంధించినవ్యక్తినికానని పిల్లలకు చదువు చెప్పడానికి వచ్చానని వడికిపోతూ చెప్పాడు. ఆ సమయంలో ఇంట్లో ఆడవారు తప్ప ఎవ్వరూలేరట. ఇంతలో ఒకామె ఎలాగో బయటపడి రోడ్డు మీదకు వచ్చి గోలచేసింది. దానితో పాచిక పారలేదనుకొని ఆ దొంగవ్యక్తులు చేతికందింది ఎత్తుకొని పారిపోవడముతో ఒకపాత దుస్తులున్న ట్రంకు, గడియారము,పిల్లలపుస్తకాలున్న పెట్టెమాత్రం దొంగిలింపబడ్డాయి.

మాజీ నేరస్తుని అరెస్టు

సుల్తానుబజారు, సైఫాబాద్ ప్రాంతాల్లో కాళాలు బద్దలుకొట్టి దుకాణాల్లో దొంగతనాలు చేస్తున్న హేంరాజ్‌అను మాజీ నేరస్తుని ముషీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు.

రాజాదీన్‌దయాళ్ ఫొటో సర్వీసులో చోరీ: అరెస్టు

మూడుదినాల క్రితము నికిందరాబాదు సరోజినీదేవిరోడ్‌లోని రాజాదీన్‌దయాళ్ ఫొటో సర్వీసులో దాదాపు 6వేల విలువగల కెమెరాలు, లెన్సులు, ఫొటో పరికరాలు దొంగిలింపబడ్డాయి. అసిస్టెంట్ కమీషనరు శ్రీ ఆర్.వి.సుబ్బారావు, ఇన్‌స్పెక్టరు శ్రీ పుల్లారెడ్డి దర్యాప్తు జరిపి బెంగళ్ళపట్టుకు చెందిన గోపాల్ అను వాతనిని అరెస్టు చేశారు. ఆతడు దాదాపు 6వేల విలువగల వస్తువుల్ని అమ్మివేశాడు. పోలీసు అధికారులు వివిధ స్టుడియోలను తనిఖీచేసి ఆవస్తువుల్ని పట్టుకున్నారు.

(ఎ. ఎన్. ఎస్.)

(మొదటి పేజీతరువాయి)

ఐక్యరాజ్య సమితి దళాలు భారీ యెత్తున దాడికి సిద్ధమయ్యాయని కటాంగా గెలుపోపీరస్వర్గమోసాధించే విషయం ప్రపంచానికి రేపుగాని తెలియదనీ యీ సందర్భంలో తాను స్వతంత్ర దేశాలకు తుదివిజ్ఞాపన చేస్తున్నాననీ నేడుపోంబే ఒక ప్రసంగంలో అన్నాడు. పోంబే మాట్లాడుతున్నప్పుడు కూడా సమితి బాంబులు పడుతూనే ఉన్నట్లూతడు చెప్పాడట.

అమెరికా అభిప్రాయం

కటాంగాలో ఎప్పుడు వీలయితే అప్పుడు వెంటనేయుద్ధవిరమణకు అమెరికా సుముఖమేనని వాషింగ్‌టన్‌లో అమెరికాశాశ్వాశ్రికవిదేశాంగమంత్రి జార్జిబాల్ ఈ రాత్రి ప్రకటించాడు. అయితే సమితి కనీసలక్ష్యాలు తీరనిదే యుద్ధవిరమణ ఇప్పట్లో సాధ్యంకాదని అమెరికావిశ్వసిస్తున్నదనికూడాఆతడు స్పష్టపరిచాడు.

గత సెప్టెంబరులో కటాంగాకు సమితి ఓడినట్లు భావింపబడుతున్న వాటి సంఘటనలు తిరిగి జరుగరాదని కూడా బాల్ అన్నాడు. వేదాతడు ప్రత్యేకంగా విలేఖరుల గోష్ఠి జరిపి సమితి లక్ష్యాలు సత్వరం అతితక్కువ ప్రాణనష్టంతో సాధించ బడగలవన్న ఆశాభావం వ్యక్తపరిచాడు.

కటాంగాలో ఇండియన్ కానబెల్రా జెట్ విమానాలకు బాంబులు సప్లయి జరుగాల్సిందేనని ఆ విమానాలు వాడ వీలున్న బాంబులు అమెరికావద్ద లేవు కాబట్టి అమెరికా సప్లయి చేయజాలదనీఅమెరికన్ వర్గాలన్నాయి. కాంగో పునరేకీకరణకై పోంబే, అదౌలా అంగీకారం కుదిరేట్లు చేయడానికి అన్ని ప్రయత్నాలూ చేయాలని కూడా జార్జిబాల్ అన్నాడు.

IN THE COURT OF THE DIST MUNSIFF AT BODHAN

O. P. No. 58/2/1960

Between:-

G. Jeevaratnam,

Versus

The Nizam Sugar Factory Ltd., & Others.

To

[1] Sidda Goud S/o aged about 45 years, Hindu, Cultivator R/o Mosra village, Bodhan Tq.

[2] Bobbili Veeriah S/o aged about 50 years, Hindu, Cultivator, R/o Mosra village, Bodhan Tq.

[3] Gundla Saiga S/o aged about 40 years Hindu, Cultivator, R/o Mosra village, Bodhan Tq.

Take notice that the plaintiff filed the above suit for recovery of S. No. 1301, & 1303, measuring 6 acres-17 Guntas & 2 acres 25 Guntas, respectively situated at Mosra village Bodhan taluq. against you and others. The said suit stands posted to 18-12-1961 for settlement of issue at 11 A. M.

Take notice that in default of your appearance on the above mentioned date the suit will be heard and determined in your absence.

K. KAKULA SWAMY,
B. Com., LL. B.,
Advocate for the plaintiff.

టెండరు నోటీసు

జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ గారిచే 1-4-1962 నుండి 31-3-1963 ఆర్థిక సంవత్సరమునకు జిల్లా వైద్యశాల మరియు తాలూకా వైద్యశాలలో భోజన సామగ్రి సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కోరడమైనది. ఒక్కొక్క గ్రూపునకు ఒక సెట్టు ఫారమునకు 2-00 రు. చొప్పున జమచేసి పొందవచ్చును. ఆ డబ్బు ఏ ప్రభుత్వ ట్రెజరీలోనైనా జమచేసి చలాను మాత్రము ఈ క్రింది ఆఫీసుకు పంపవలయును. తాలుగు సయాపైనలు సేల్సుటాక్సు వసూలు చేయబడును.

టెండరు ఫారములు తేది 2-1-1962 సాయంత్రం 2 గంటలలోపు ఈ క్రింది కార్యాలయమునకు చేరవలయును. టెండర్లు అదేరోజు 4 గంటలకు టెండరర్ల యెదుట తెరువబడును.

వివరములు ఈ క్రింది కార్యాలయము నుండి తెలుసుకొనవచ్చును.

(డాక్టర్ డి. తులసీదాసు)

సూపరింటెండెంట్ మరియు జిల్లా వైద్యశాఖాధికారి
ప్రభుత్వ జిల్లా వైద్యశాల, నల్లగొండ.

ప్రకటన

మెసర్స్ రామ్‌నారాయణ్ సన్స్ (ప్రైవేట్) లిమిటెడ్ వారి

రిటైల్ షోరూమ్‌లకు

సికింద్రాబాద్ మహాత్మాగాంధీరోడ్‌లో (గాంధీ విగ్రహం ఎదుట) 9-18 నందు

14-12-1961 సా॥ 6-00 గంటలకు

గౌరవనీయులైన శ్రీ రామమూర్తి నాయుడు

(హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్)

ప్రారంభోత్సవము జరుపుతారు

ఈ షోరూమ్‌లలో

ఫోనిక్స్ మిల్స్, బ్రాడ్‌బరీ మిల్స్, డాన్ మిల్స్‌లో తయారు చేయబడిన నూలు వస్త్రములు, మేజోళ్లు మిల్స్‌యొక్క చిల్లర ధరకు అమ్మబడును.

సుస్వాగతం

1961 డిసెంబర్ 15 నుండి 31 వరకు

5% తగ్గింపు గలదు

ఏజంట్లు:- కె. కె. కార్పొరేషన్

148, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd. Golkonda Printing Press Hyderabad A. P.